


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 07-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 145 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## చేస్తాం.. చూస్తాం.. అని అంటే

# కుదరదు

- ఆస్థాయి ఏనాడో దాటిపోయింది
- హామీలుకాదు.. చేతలు కావాలి..
- పార్లమెంటులో జరిగిన అన్యాయాన్ని అక్కడే తేల్చుకుందాం
- రాజకీయాల్లో హుందాగా వ్యవహరించాలి
- పార్టీ ఎంపీలతో టెలీ కాన్ఫరెన్స్
- ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి: గతంలో తన దిల్లీ పర్యటనలో ప్రధాని వద్ద ప్రస్తావించిన సమస్యలతో పాటు బడ్జెట్లో ఏపీకి కేటాయింపులు లేకపోవటంపై ప్రధానికి వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు దిశానిర్ధేశం చేశారు. ప్రధాని తమకు సమయం కేటాయించారని రాష్ర తెలుగుదేశం ఎంపీలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తరువాయి 2లో



## అగ్ని -1 ప్రయోగం

# విజయవంతం



బాలాసోర్ : అణ్వాయుధాలను మోసుకుపోగల అగ్ని-1 బ్యాలిస్టిక్ మిసైల్ ప్రయోగం విజయవంతమైంది. దీనిని మన దేశంలోనే తయారు చేశారు. ఒడిశా తీరంలోని బాలాసోర్‌లో అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి దీనిని భారత సైన్యం మంగళవారం ప్రయోగించింది. ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లోని 4వ లాంచ్ పాడ్ నుంచి ఈ ప్రయోగం జరిగింది. ఉపరితలం నుంచి ఉపరితలంపైన 700 కి.మీ. పరిధిలోని లక్ష్యాన్ని ఈ మిసైల్ విజయవంతంగా ఛేదించగలదని తరువాయి 2లో

# హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం

### ఇప్పటికే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాం
### ఈఏపీ నిధుల కేటాయింపుపై చర్చ
### రైల్వే జోన్ పరిష్కారానికి ముమ్మర యత్నాలు
### కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ



దిల్లీ: రాజ్యసభలో తెలుగుదేశం పార్టీ ఎంపీల ఆందోళనపై కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ స్పందించారు. ఏపీ విభజన హామీల అమలుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటికే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించామన్నారు. ప్రత్యేక హోదాతో రావాల్సిన నిధులను ప్రత్యేక ప్యాకేజీ రూపంలో ఎలా ఇవ్వాలన్న దానిపై చర్చిస్తున్నామని తెలిపారు. విదేశీ ఆర్థిక సాయంతో చేపట్టే ప్రాజెక్ట్ (ఈఏపీ) నిధుల రూపంలో ఆ లోటును తరువాయి 2లో

# ఏపీ సమస్య సున్నితమైనదే..

- దీనిపై ప్రధాని ప్రత్యేక దృష్టి సారించారు
- సభ్యులు సంయమనం పాటించాలి
- పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంతకుమార్



దిల్లీ: ఆంధ్రప్రదేశ్ అంశం సున్నితమైనదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంతకుమార్ అన్నారు. ఏపీపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. లోక్‌సభలో తెదేపా, వైకాపా ఎంపీలు చేస్తున్న అందోళనపై ఆయన స్పందిస్తూ ప్రకటన చేశారు. సభలో సభ్యులు సంయమనం పాటించాలని కోరారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చకు సహకరించాలన్నారు.

**ఆందోళన ఉధృతం చేసిన ఎంపీలు**

లోక్‌సభలో తెలుగుదేశం ఎంపీలు ఆందోళన తరువాయి 2లో

# త్వరిత గతిన సిఐఐ సదస్సుకు ఏర్పాట్లు పూర్తి కావాలి

### ముగింపు రోజున కన్వెన్షన్ హాల్‌కు శంకుస్థాపన
### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్




విశాఖపట్నం: ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు ఎపిఐఐసి గ్రౌండ్స్ నందు జరగనున్న భాగస్వామ్య సదస్సు (సిఐఐ)కు ఏర్పాట్లను 22 నాటికే పూర్తి చేయాలని జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఉదయం కలక్టర్ అధికారులతో కలసి ఏర్పాట్లను తనిఖీ చేశారు. 22వ తేదీన పోలీసులు స్వాధీనం చేసుకుని వేదిక వద్ద రిహార్సులు వేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు విదేశీ ప్రతినిధులు, పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు వస్తున్న నేపథ్యంలో వారందరికీ వసతి, బోజనంతో పాటు, వాహనాల పార్కింగునకు తగు ఏర్పాట్లు గావించాలన్నారు. విఐపిల కోసం ఏర్పాటు చేసిన గదులు, కాన్వాయ్, రిజిస్ట్రేషన్ కేంద్రం, ఎగ్జిబిషన్, ప్రధాన వేదిక, సెమినార్ల కోసం గదులు, టాయిలెట్లు, కిచెన్, వృధా నీరు పోయే కాలువ, విద్యుత్ సరఫరా, సుందరీకరణ, జనరేటరు ఏర్పాట్లు తదితర పనులపై ఆరా తీశారు. ఏర్పాట్లపై ఈవెంట్ మేనేజర్, ఈవెంట్ కన్‌స్ట్రక్షన్ ఏజెన్సీ లిట్మసీ మెరోఫోరం ప్రతినిధులు మ్యాప్ ద్వారా కలక్టరుకు వివరించారు. లాండ్ స్కేపింగ్ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని వుడా అధికారులకు ఆదేశించారు. ట్రాఫిక్, వాహనాల పార్కింగు, వచ్చి పోయే వారికి మార్గాలు తదితర ఏర్పాట్లను పోలీసు అధికారులు చూడాలని అన్నారు.

***26వ తేదీన కన్వెన్షన్ భవనానికి శంకుస్థాపన***

భాగస్వామ్య సదస్సు ముగింపు రోజున ఫిబ్రవరి 26వ తేదీన ఎపిఐఐసి గ్రౌండ్ నందు శాశ్వత కన్వెన్షన్ హాల్ తరువాయి 2లో



రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయెల్‌ను కలసి విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలనీ కోరుతూ వినతిపత్రం అందచేసిన రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బరామిరెడ్డి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, చిత్తూరు మాజీ ఎంపి జ్ఞానేందర్ రెడ్డి, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి

# టీడీపీ ఎంపీలు అలా.. మోదీ ఇలా..

## బడ్జెట్‌పై నిరసన జ్వాలలు

న్యూఢిల్లీ: బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని అసంతృప్తితో రగిలిపోతున్న టీడీపీ ఎంపీలు మంగళవారం లోక్‌సభలో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఏపీకి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని నినాదాలు చేశారు. అంతేకాదు, కాంగ్రెస్ సభ్యుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగానికి అంతరాయం కలిగించారు. దీనంతటికీ కాంగ్రెస్సే కారణమని ఆరోపించారు.

దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. ఆ సమయంలో ప్రధాని మోదీ, మంత్రులు అరుణ్ జైట్లీ, రాజ్‌నాథ్‌సింగ్‌లు కూడా సభలోనే ఉన్నారు.

టీడీపీ సభ్యుల నినాదాలు, కాంగ్రెస్ సభ్యులతో వాగ్వాదం, బీజేపీ సభ్యుల ఆగ్రహం.. ఇలా అన్నింటినీ మోదీ మౌనంగా చూస్తూ కూర్చుండిపోయారు.

టీడీపీ సభ్యుల తీరుతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఖర్గే, ఆ ప్లకార్డులను మోదీకి కూడా చూపించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మొత్తం ఘటనను మోదీ మౌనంగా చూస్తూ ఉండిపోయారు.

పక్కనే ఉన్న జైట్లీ, రాజ్‌నాథ్ సింగ్‌లు కూడా ముఖంలో ఎటువంటి భావాలు కనిపించకుండా జాగ్రత్త పడ్డారు.

### షెడ్యూల్ తెగల జాబితాలో

## ఇతర కులాలను చేర్పితే ఊరుకోం



నర్సీపట్నం : షెడ్యూల్ తెగల జాబితాలో ఇతర కులాలను చేర్చితే ఊరుకోమని డిసిసి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. మంగళవారం నర్సీపట్నంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇది షెడ్యూల్ తెగలు, ఆదివాసీ జాతికి అన్యాయం చేసే దుర్మార్గమైన చర్య అన్నారు.

ఆదివాసీ గిరి జనులు, దళితులు, వెనుకబడిన వర్గాల కోసం రిజర్వేషన్ల ద్వారా రాయితీ కల్పించాలని, సామా జిక, ఆర్థికంగా, వైద్యపరంగా అన్ని రంగాల్లో వారికి అందరితో పాటు సమానమైన అవకాశాలు కల్పించాలని అంబేద్కర్ రాజ్యాం గంలో పొందు పర్చారన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులను ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తు న్నారన్నారు. గిరిజన జాతికి అన్యాయం చేసే ప్రయత్నాన్ని విరమించు కోవాలి, లేకుండా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఆశావర్కర్లకు నెలకు
## రూ.6,000 వేతనం చెల్లించాలి




ప్రాథమిక ఆస్పత్రి వద్ద ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

సబ్బవరం: ప్రభుత్వ పథకాలకు 2018-19 సంవత్సరం బడ్జెట్‌లో అవసరమైన నిధులు పెంచాలని ఆశాలకు కనీస వేతనం రూ.6,000/-లు చెల్లించాలని సిఐటియు మండల నాయకురాలు వి.సత్యవతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశావర్కర్ల ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు మాట్లాడుతూ ఆశావర్కర్లకు నెలకు రూ.6000లు వేతనం చెల్లించాలని, గత 10 సంవత్సరాలుగా గ్రామస్థాయిలో గర్భవతులు, బాలింతలు, పసిపిల్లలు సంరక్షణతో పాటు ఆసుపత్రిల్లో కాన్పులు జరిగేలా చూడటం, కుటుంబ నియంత్రణ, న్యూట్రిషన్ మరియు ఇతర పనులతో రోగులకు అందుబాటులో వుండి నిరంతరం సేవలు అందిస్తున్నాము. కేరళ, బెంగాల్, కర్నాటక, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం చెల్లిస్తున్న పారితో షకాలతో గౌరవ వేతనం చెల్లిస్తున్నాయి. కావున మా డిమాండ్స్ 1. పెన్షన్ రూ.3వేలు ఇవ్వాలి. 2.పథకాలు ప్రైవేటీకరణ ఆపాలి. 3.అర్హులైన వారిని రెండవ ఎఎన్ఎంలుగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో డి.భవాని, జి.శ్రీకాంత్, వి.కల్యాణి మరియు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఈ ఆర్థిక సంవత్సరంలో

## విత్తనాలు, ఎరువులు రాయితీపై సరఫరా



విశాఖపట్నం: జిల్లాలో ఇంతవరకు రాజ్మ 581 క్వింటాలు వరి, 386.4 క్వింటాలు పప్పుధాన్యాలు, 488 క్వింటాలు వేరుసెనగ, 796.5 క్వింటాలు నువ్వులు, 8 క్వింటాలు అన్ని కలిపి 2259.9 క్వింటాలు ఈ ఆర్థిక సంవత్సరంలో విత్తనాలు, ఎరువులు రాయితీపై సరఫరా చేయడం జరిగిందని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాపరిషత్ వైస్ ఛైర్మన్ కె.అప్పారావు అధ్యక్షతన మూడవస్థాయి సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ, పశువర్ధక శాఖ, సోయల్ కన్సర్వేషన్, అటవీశాఖ పట్టు పరిశ్రమ శాఖ, ఉద్యానవనశాఖ, మత్స్యశాఖ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ముందుగా వ్యవసాయశాఖను సమీక్షిస్తూ జిల్లాలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టర్లు, విత్తనాలు, ఎరువులు సకాలంలోనే అందించామని వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. ఇప్పటికే775 ట్రాక్టర్లు, 1.5 సబ్సిడీపై రైతులకిచ్చామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న జెడ్‌పిటి సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు మాట్లాడుతూ మండలాల్లో వ్యవసాయశాఖవారు చేపడుతున్న కార్యక్రమాల గురించి సభ్యులకు ముందుగానే తెలియ పరచాలని తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను 7.37 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. పట్టు పరిశ్రమశాఖను సమీక్షిస్తూ ఉపాధి హామీ పథకం కింద మల్బరీ తోటల పెంపకం చేస్తున్నట్లు, మల్బరీ సాగుకు ఎకరానికి ఇచ్చు రాయితీ మొత్తం 10.500 రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. మత్స్యశాఖను సమీక్షిస్తూ ఈ సంవ త్సరం మత్స్యకారులకు 35.7 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశామని, వీటిలో బోట్లు, వలలు అందజేస్తున్నట్లు తెలి పారు. ఉద్యానవన శాఖను సమీక్షిస్తూ జిల్లాలోని బహుళజాతి పంట విస్తరణ ద్వారా అనాస, పసుపు, అల్లం, బంతి, బంగాళదుంప, జీడి మామిడి, మామిడి పునరుద్ధరణ వంటి కాయగూరలు, పండ్లు రైతులకు మంజూరు చేసి రైతుబజార్లలో అమ్మడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జెడ్పీ వైస్‌ఛైర్మన్ మాట్లా డుతూ జిల్లాలోని ప్రతిశాఖకు ఒక తేది నిర్ణయించి మండలాలకు వెళ్లి వారు చేస్తున్న కార్యక్రమాల గురించి ప్రజాప్రతినిధులకు, ప్రజలకు తెలియపర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒడి శ్రీనివాసరావు, పదిశాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే టీడీపీ ధ్యేయం

### ఎమ్మెల్యే బండారు సత్యానారాయణమూర్తి



అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న బండారు సత్యానారాయణ

సబ్బవరం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తెలుగుదేశం ప్రభుత్వం ధ్యేయమని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని అమృతపురం పంచాయితీలో సూరెడ్డిపాలెంలో 10 లక్షల నిధులతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని మొగలిపురంలో 10 లక్షల నిధులతో నిర్మించిన అంగన్‌వాడి భవనాలను మంగళవారం ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారు సత్యన్నారాయణమూర్తి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, డ్రైనేజీ వ్యవస్థను, విద్యార్థులకు స్కూల్ బిల్డింగ్ లను నిర్మించిందన్నారు. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్య క్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాలు నాయుడు, గండి దేముడు, గవర అప్పారావు, దొడ్డి ప్రకాష్, బివిఎస్ఎన్ రాజు, కె.రామ కృష్ణరాజు, కొటాన అప్పారావు, పల్ల తాతారావు, గెదెల సత్యనారాయణ, కొత్తూరు గెడ్డప్ప, మడ్డు సూర్యనారాయణ, రేసిపూడి రమణ, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



37వవార్డులో గల ఇందిరానగర్ -1 గ్రామంలో కమ్యూనిటీ హాల్ నందు మంగళవారం వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఫెన్షన్‌లు దగ్గరుండి 37వవార్డు టీడీపీ అధ్యక్షులు గంకల అప్పారావు చేతులమీదుగా ఇచ్చారు. అక్కడ గల వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఫెన్షన్‌లు అందుకునే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయవలసిందిగా కోరారు మరియు వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

### కన్యకాపరమేశ్వరి ఆలయంలో

## జిల్లా స్థాయి పాటల పోటీలు



అనకాపల్లి : మహాశివరాత్రి పురస్కరించు కుని, ఈ నెల 11, 13 తేదీల్లో స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణములో జిల్లా స్థాయి సినీ భక్తి గీతాల పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అధ్యక్ష కార్యదర్సులు తాటికొండ వెంకటరమణమూర్తి, కోరుపోలు జగదీశ్వరరావులు తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన, విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సీనియర్స్, జూనియర్స్ రెండు గ్రూపులుగా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గాయినీ గాయకులు, 11 వ తేదీ నాడు స్క్రూట్నిలో రెండు పాటలు పాడటానికి సిద్దంగా ఉండాలన్నారు. స్క్రూట్నితో ఎన్నికైన గాయినీ గాయకులు 13 వ తేదీన ఆర్కెస్ట్రాతో భక్తి గీతాలు పాడవలసి ఉంటుందన్నారు. ఎంపిక అయిన గాయినీ గాయకులకు, ప్రథమ బహుమతి 3,116లు, ద్వితీయ బహుమతి 2,116లు తృతీయ బహుమతి 1116 , ఇవ్వడం జరుగు తుందన్నారు. 15 సంవత్సరాలు లోపు వారు జూనియర్స్ గాను, 16 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాల మద్య వయసు వారు సీనియర్స్ గాను, పరిగణలోకి తీసుకోవడం జరుగు తుందన్నారు.

పోటీలో పాల్గొన్న అభ్యర్దులు 50 రూపాయలు రిజిస్ట్రేషన్ చేసి చెల్లించాలని, పాటల పోటీల కొరకు, ఫోన్ నెంబర్లు 08924 223569, 9290030305 గల ఫోన్ నెంబర్లను సంప్రదించాలని, కోశాధికారి కుంచా నూకయ్యశెట్టి ఉత్సవ కమిటీ ఛైర్మన్ తమ్మన రఘుబాబు, కో ఛైర్మన్ కొత్తూరు లక్ష్మణ్‌జి లను సంప్రదించాలన్నారు.

### శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ వారి ఉత్సవాలకు

## ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కొండబాబు



భీమునిపట్నం : గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ పండగ ఉత్సవాల కోసం మంగళవారం అమ్మవారి గుడివద్ద ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. 2018 ఉత్సవ కమిటి అద్యక్షునిగా వాసుపల్లి.కొండబాబు, సెక్రటరి గా గిడుతూరి.శ్రీనివాసరావు ,కోశాధికారి పలుకూరి.శ్రీనివాసరావు (క్లబ్ శ్రీను),అర్గ నైజింగ్ సెక్రటరి గా గాడు.అప్పలనాయుడు (ఆనంద్),కో ఆర్డినేటర్ గా కాసరపు.ఎల్లాజీ,లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం ఆలయనిర్మాణ కమీటి ,ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్స్, 2017 ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి భక్తులు,ఆలయ పూజారి చౌదరి సత్యరాజు, భీమిలి టౌన్ టి.డి.పి అద్యక్షులు గంటా. నూకరాజు, ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ కాసరపు.నాగరాజు,లైన్ మైలపల్లి. షణ్ముఖ రావు, ముత్యాలరావు,కె.రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత భావాలు కలిగిన వ్యక్తిత్వం

### పీతల అప్పారావు సొంతం

### వంశీకృష్ణ శ్రీనివాస్




పీతల అప్పారావును సత్కరిస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం : ఉన్నత భావాలు కలిగిన వ్యక్తిత్వం పీతల అప్పారావు సొంతమని వైఎస్ఆర్ సీపీ తూర్పు నియోజకవర్గ నాయకులు, ఈస్టర్న్ నేవల్ కమాండ్ యాదవ ఉద్యోగుల సంఘం గౌరవ అద్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. స్థానిక పీతల వాని పాలెంలో ఏర్పాటు చేసిన పీతల అప్పారావు పదవీ విరమణ సత్కార సభలో ఆయన పాల్గొన్నారు.

పీతల అప్పారావు, జయ దంపుతలను సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు. పీతల అప్పారావు ఒక ఉద్యోగిగా తన బాధ్యత లను నిర్వహిస్తూ అదే సమయంలో, యాదవులు అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం పీతల అప్పారావు మాట్లాడుతూ తమ ఊరినుంచి మొట్టమొదటి ఐటిఐ చేసి టెక్నికల్ విద్యను అభ్యశించిన వ్యక్తిని తానేనని, తద్వారా నేవల్ డాక్‌యార్డ్‌లో ఉద్యోగిగా చేరి అందరి మన్ననలు పొంది, ఒక ఉత్తమమైన స్థాయిలో నేడు పదవీ విరమణ చేయడం పూర్తి సంతృప్తి నిచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో నేవల్ డాక్‌యార్డ్ బిసి సంఘం అద్యక్షులు నక్క లక్ష్మణ రావు, ఉరు కూటి అప్పారావు, అల్లుకృష్ణ (ఐఎన్ సిఇయు), పైడా లక్ష్మణ రావు, ఈస్టర్న్ నావల్ కమాండ్ యాదవ ఉద్యోగులు, గ్రామస్థులు, కుటుబం సభ్యులు పాల్గొన్నారు.


## ఈ నెల 8న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలి




అచ్యుతాపురం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఆంధ్ర ప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని దీనిని వ్యతిరేకిస్తూ ఈ నెల 8న తలపెట్టిన బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎమ్ మండల కన్వీనర్ రొంగలి రాము, జిల్లా కమిటీ సభ్యులు కర్రి అప్పారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఎమ్ నాయకులు బంద్‌కు సంబందించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎమ్ నాయకులు రొంగలి రాము, కర్రి అప్పా రావు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రైల్వేజోన్, ఉత్తరాంధ్రకు ప్యాకేజి, నిరుద్యోగ సమస్య, కార్మికుల కనీస వేతనం 18 వేలు ప్రకటించాలని, పోలవరం ప్రాజెక్టుకు నిదులు ఇవ్వాలని జరిగే బంద్‌లో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు పాల్గొనా లన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎమ్ నాయ కులు బుద్దా రంగారావు, కొవిరి అప్పలరాజు, టి.రాములమ్మ, చేపల తాతియ్య, ఎమ్ రమణ, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పతకాలను సాధించిన విభిన్న ప్రతిభావంతులకు

## జిల్లా కలెక్టర్ అభినందనలు



విశాఖపట్నం: శ్రీలంక రాజధాని కొలంబోలో జనవరిలో నిర్వహించిన ఇంటర్నేషనల్ అథ్లటిక్స్ ఛాంపియన్‌షిప్-2018 పోటీలలో పాల్గొని పతకాలను సాధించిన విభిన్న ప్రతిభావంతులను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం వారిని అభినందించారు. ఆంధ్రావిశ్వవిద్యాలయంలో చదువుచున్న రీసెర్చ్ స్కాలర్స్ 11మంది అథ్లటిక్స్‌లో పాల్గొని ఓవరాల్ ఛాంపియన్‌షిప్ మరియు 6 బంగారం, 5 రజితం, 4 కాంస్య మొత్తం 15 పతకాలను సాధించారు. డియస్‌డిఓ జూన్ గెలియట్, ఏయూ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ఛైర్మన్ టి.సుబ్బారాయుడు, ప్రజ్వల్ వాణీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి కె.వి.ఎల్ సుచిత్రారావులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు యూనియన్ ఎన్నికలలో
## 'సిటు' ఘన విజయం

గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగార ఎన్నికలలో సి.ఐ.టి.యు ఘన విజయం సాధించింది. మంగళవారం జరిగిన ఎన్నికలలో ప్రత్యర్థులను మట్టికరిపించి 198ఓట్లు మెజార్టీతో విజయం సాధించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్కంఠబరితంగా సాగిన ఈ ఎన్నికలలో 'సిటు' ఇంటక్‌ను ఓడించింది. సోమవారం అర్ధరాత్రి లెక్కింపు అనంతరం ఎన్నికల అధికారి మిశ్రా ఫలితాలు వెలువడించడంతో 'సిటు' ఆనందోత్సవాల్లో మునిగితేలింది. ఇంటక్ మూడేళ్ళలో ఎటువంటి కార్మిక ప్రయోజనాలు చేకూర్చకపోవడంతో సిటుకు కార్మికులు మద్దతు తెలిపి విజయాన్ని చేకూర్చారు. మొదటినుంచి కార్మిక ప్రయోజనాలకు తూట్లు పొడుస్తుందని ఇంటక్ పై వ్యతిరేక దోరణిని అవలంభించిన ఉక్కు కార్మికులు ఓటింగ్‌తో బుద్ధి చెప్పారు. ఉక్కు కర్మాగారంలో ఓటర్లు 11,544 మంది ఉండగా 11,103 మంది కార్మికులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అందులో 11,103 మంది రహస్య ఓటు బ్యాలెట్ ద్వారా, 21మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. 12 కార్మిక సంఘాలు ఎన్నికల బరిలో దిగగా స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిటు) ప్యానెల్‌కు 3784ఓట్లు పోలయ్యాయి. విశాఖ స్టీల్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ (ఇంటక్) ప్యానెల్‌కు 3586 పోలవగా 198ఓట్ల తేడాతో ఓటమిని చవిచూసింది. విశాఖ స్టీల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్యానెల్‌కు 3,234పోలవగా ఇతరులకు 477రాగా 43ఓట్లు చెల్లనివిగా ప్రకటించారు. సి.ఐ.టి.యు గతంలో ఎఐటియుసితో జతకలిసి ఫ్రంట్‌గా ఏర్పడి పోటీలో నిలవగా, ఈ సారీ ఎఐటియుసిని విడిచి 7యూనియన్‌లతో పొత్తుతో పోటీలో పాల్గొని విజయాన్ని అందుకుంది. ఎన్నికల ఫలితాలు సిటు గెలిచిన సంధర్భంగా విజయోత్సవాన్ని నిర్వహించింది. ఈ సందర్బంగా గుర్తింపు సంఘం అధ్యక్షులు జె.అయోద్యారాం, ప్రధాన కార్యదర్శి వై.టి.దాస్‌లు మాట్లాడుతూ తమ విజయానికి కృషి చేసిన ప్రతీ కార్మికుడికి కృతజ్ఞతలను తెలిపారు. తమ పై పెట్టిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చుతామని అన్నారు. కార్మిక ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. పనిచేసేవారికే పట్ట కడతారని ఈ ఎన్నికల ఫలితాలు ఋజువు చేసాయని అన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆవులకూ ఆధార్

రాజకీయపార్టీకి తనదైన సిద్ధాంత భావజాలం వెలుగులో ఒక జెండా రంగు ఉండటం సహజమే. కానీ బీజేపీ దాన్ని వదిలేసి కాషాయ జెండాను నెత్తిన ఎత్తుకోవటంతోనే పేచీ. విభిన్న మతాలు, సం స్కృతులకు నెలవైన దేశంలో ఒక మత చిహ్నంగా ముద్రపడిన కాషాయాన్ని, ప్రతి ఇంటా పాడి జంతువైన ఆవును పవిత్రం చేసి పూజనీయమనటం వివాదాస్పదమే. దేశంలోని ప్రతి ఒక్కరికీ పన్నెండు అంకెల ఆధార్‌కార్డు ఉన్నట్లుగానే, ఇప్పుడు ఆవులకూ ఆధార్ నెంబరు ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధమైంది. ప్రతి ఒక్కరికీ ఆధార్‌కార్డు తప్పనిసరిచేసి, అన్నింటికీ అనుసంధానం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై దేశంలో అనేకస్థాయిల్లో చర్చలు, వ్యతిరేకతలు వ్యక్తమవుతున్న తరుణంలో, పశువులకూ గుర్తింపు నెంబర్ ఇచ్చేందుకు సన్నద్ధమవటం గమనార్హం. పశుసంపదకు యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్ ఇవ్వడం ద్వారా పశుసంపద, దేశ సంపద పెరిగేందుకు కృషిచేస్తామని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ చెప్పుకొస్తున్నది. దీనికోసం తాజా బడ్జెట్‌లో రూ.50 కోట్లు వెచ్చించింది. ఒక్కో ఆవు గుర్తింపు కార్డుకు ఎనిమిది నుంచి పది రూపాయలు ఖర్చుచేస్తూ, మొదటి దఫాగా నాలుగు కోట్ల ఆవులకు నెంబర్ ఇచ్చేందుకు సమాయత్తమవుతున్నది. మొదట ఈ ప్రతిపాదనను 2015లో తీసుకొచ్చినా ఆధార్ కార్డుపై జరుగుతున్న వాద, వివాదాల కారణంగా కావచ్చు ఇన్నాళ్లు ఆచరణలోకి రాలేదు. ఇప్పుడు తాజా బడ్జెట్‌లో నిధులు కేటాయించి పశుసంపద గణన, సంరక్షణ పేరిట దానికి తెరతీశారు. ఇప్పటికే ప్రతి ఒక్కరికీ ఆధార్ తప్పనిసరి చేసి, అన్నింటికీ అనుసంధానం చేయటం పట్ల తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న మోదీ ప్రభుత్వం, ఆవులకూ అలాంటి గుర్తింపు నెంబర్‌ను ఇవ్వటానికి ప్రయత్నించటం చర్చనీయాంశమవుతున్నది. ఇప్పటికే వ్యక్తిగత సమాచారం గోప్యత పట్ల ఆధార్‌పై విశ్వాసం లేక కాంగ్రెస్, తృణముల్ పార్టీల నేతలు తమకు ఆధార్‌కార్డు అవసరం లేదని, అందులో తమ వివరాలు నమోదు చేసుకోబోమని తెగేసి చెప్పారు. మరోవైపు గో రక్షణ పేరిట వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఘటనల నేపథ్యంలో ఇది కాషాయీకరణ మాత్రమేననే విమర్శలూ వినిపిస్తున్నాయి. కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన నాటి నుంచి హిందుత్వ శక్తుల విజృంభణ అనేక రూపాల్లో కొనసాగుతున్నది. అందులో గోరక్షణ ఒకటి. ఆవు పవిత్రమైనదని, పూజ నీయమైనదని గో రక్షకులు బయలుదేరారు. గోరక్షకుల పేరు తో వివిధ రాష్ట్రాల్లో ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్‌శక్తులు పేట్రేగిపోయి దాడులకు తెగబడటం జరుగుతున్నవి. గోమాంసం తన ఇంట్లో దాచుకున్నాడన్న నెపంతో అఖ్లాక్ అనే వ్యక్తిపై దాడిచేసి హత్యచేసిన ఉదంతం మొదలు దేశవ్యాప్తంగా అనేక దాడులు జరిగాయి. ఆహారపు అలవాట్లనూ నిర్దేశిస్తున్నారు. ఆవులను కబేళాలకు తరలిస్తున్నారని, ఆవు చర్మం కలిగి ఉన్నారని, గోమాంసం తింటున్నారనీ ఇలా ఆవును రక్షించుకునే పేరుతో మనుషులను బలితీసుకుంటున్న తీరు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నది. విభిన్న మతాలు, జాతుల సహజీవ నం కలిగిన గ్రామీణ, పట్టణ ప్రాంతం అనుమానం, అసహనం, భయం నీడలో మగ్గిపోతున్నా యి. ఇలాంటి సంక్లిష్ట సామాజిక వాతావరణంలో మోదీ ప్రభుత్వం ఆవులకూ ఆధార్ నెంబర్ అంటూ సరికొత్త కార్యక్రమం చేపట్టడం మెజార్టీ వాద అనుకూల చర్యగా విమర్శలకు తావిచ్చేదే. 2022 నాటికి వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంలో పశుగణాభివృద్ధికి పెద్దపీట వేసి పాడిని పెంపొందించటం లక్ష్యంగా చెప్పారు. భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న వ్యవసాయక సమాజంలో పశుసంపదను వ్యవసాయంతో విడదీసి చూడలేం. వాస్తవమే. అయితే పశు సంపద పెంపు, సంరక్షణకు వాటికి అవసరమైన పశుగ్రాసం, సంరక్షణ, పునరుత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. శాస్త్రీయ పద్ధతిలో మేలు జాతి పాడి పశువులు, గేదెల పెంపుదలకు ప్రత్యేక కార్యాచరణను ప్రవేశపెట్టాలి. దేశంలో పశుగణాభివృద్ధికి కేవలం 200 కోట్లు కేటాయించి దాంతోనే వ్యవసాయ ఆదాయం పశు సంపదతో రెట్టింపు అవుతుందని చెప్పటం ఉత్త మాటలుగానే భావించాలి. ఆశ్చర్యకరమైన అంశమేమంటే ఆవులకు యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్ ఇవ్వటం ద్వారా పాల ఉత్పత్తి 20 శాతం పెరుగుతుందని అనటం హాస్యాస్పదం. ప్రధానిగా మోదీ ఏమి చెప్పినా ఆయన అనుయాయులు మాత్రం కాషాయీకరణను బాహాటంగానే చేపడుతున్నారు. దేశవ్యాప్తంగా మెజార్టీవాదంతో చెలరేగి దాడులకు దిగుతున్న ఘటనలు అటుంచితే, యూపీలో సీఎం యోగీ మరింతగా తన కాషాయ రంగును రాష్ట్రంపై రుద్దుతున్నారు.

## దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచార ఇవ్వాలి

### జిల్లా సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జక్కు నరసింహమూర్తి

కొయ్యూరు : సమాచారం కొరకు ఫిర్యాదుదారుడు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం తప్పనిసరిగా అధికారులు ఇవ్వాలని జిల్లా సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జక్కు నరసింహమూర్తి తెలిపారు. మంగళవారం కొయ్యూరు ఎంపిడిఒ కార్యాలయంలో పాడేరు డివిజన్ కన్వీనర్ దొండా ప్రసాద్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలు ఉన్నప్పుడు అధికార యంత్రాంగం వ్యక్తిగత సమాచారమైనా దరఖాస్తుదారులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. మండలంలో ఆర్‌ఐటి చట్టం సెక్షన్ 4(1)బి అమలులో కూడా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన ప్రజా ప్రతి నిధులు, అధికార యంత్రాగానికి వ్యక్తిగత గోప్యత వర్తించదన్నారు. ప్రభుత్వ విధులతో సంబంధం లేని వ్యక్తిగత విషయం జోలికి ఎవరూ వెల్లకూడదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యక్తిగత పనులుగా మార్చుకోరాదన్నారు. రికార్డులు లేవంటే కుదరదని కారణాలు తెలియజేస్తూ సంబంధిత బాధ్యులపై ఫిర్యాదు



మాట్లాడుతున్న జక్కు నరసింహమూర్తి

చేయాలన్నారు. ఇప్పటికే ఎంపిడిఒ, ఎన్‌ఆర్‌ఇజిఎస్ కార్యాలయాల్లో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రికార్డులు తనిఖీ కోసం కోరినప్పుడు పౌర సమాచార అధికారులు సహకరించాలని కోరారు. సమాచార హక్కు చట్టం పై అవగాహన కోసం ఏమైనా సమస్యలు తెలుసుకోవాలంటే 8008117393 నెంబరుకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల కార్యదర్శి ప్రకాష్, ఒంపూరి రాజు పాల్గొన్నారు.

## చౌక దుకాణాల్లో కానరాని కిరోసిన్

### లభోధిభోమంటున్న లబ్ధిదారులు

పరవాడ: నెల ప్రారంభమైతే చౌక ధరల దుకాణాల వద్ద సరుకుల కోసం ప్రజలు బారులు తీయడం కనిపిస్తుంది. ఆ రోజుకి పనికి వెళ్ళకపోయిన పర్వాలేదు సరుకులు అందితే చాలు అనే నిరుపేద ప్రజలు ఎందరో ఉన్నారు. అలాంటిది క్రమక్రమంగా రేషన్ సరుకులను ఒక్కొక్కటిని దూరం చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతినెల ప్రజలకు రేషన్ కార్డుపై ఇస్తున్న కిరోసిన్ కోటా రాకపోవడంతో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ఇళ్ళు చీకట్లోనే మగ్గుతున్నాయి. కిరోసిన్ రహిత రాష్ట్రం పేరుతో వున్న కిరోసిన్ కోటానూ తీయించి ప్రతీఒక్కరు గ్యాస్ కనెక్షన్ తీసుకునే విధంగా చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఎక్కడా ఆ విధానాన్ని అందుకోలేక పోతుంది. దీంతో కిరోసిన్ స్టౌవ్ లు మూలనపడ్డాయి. సుమారు మూడునెలలుగా కిరోసిన్ ఇవ్వకపోవడముతో కార్డు దారులు ఇబ్బంది పడుతున్నారు.

చాలామందిరేషన్ దుకాణాల పైనే ఆధారపడి జీవనం సాగిస్తుండగా ఇప్పటికే చౌకధరల దుకాణాల్లో ఏనెల, ఏసరుకు సరఫరాచేస్తారో తెలియక లబ్దిదారులు లభోధిభోమంటున్నారు. నిత్యా వసర సరుకులు ఒక్కొక్కటి మాయం కావడంతోప్రజలు అందోళన వ్యక్తము చేస్తున్నారు.

### గిరిజన కాఫీ రైతులకు

## ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలబడుతుంది

### అరకు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు

అనంతగిరి : గిరిజన కాఫీ రైతులకు ప్రభుత్వం అన్ని విధములుగా అండగా నిలబడుతుంది అరకు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కిడారిసర్వేశ్వరరావు విశాఖ మన్యం పదకొండు గిరిజన మండలాలలో గిరిజనులుకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కాఫీ మొక్కలపెంపకం తోనే సాధ్యమవుతుందని అరకులోయ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వర్రావు మంగళవారం అరకులోయ నియోజకవర్గంపరిధి సమావేశంలో కోరారు.

## దళితులు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలి

### ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: దళితులు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. జివియంసి 27వవార్డు, టీడీపీ వార్డు అధ్యక్షుడు బాపూ ఆనంద్ ఆధ్వర్యంలో చంద్రన్న ముందడుగు దళిత తేజం కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు, గోడపత్రికలు, పోస్టర్లు ఎమ్మెల్యే విడుదల చేశారు. దళితుల సంక్షేమానికి కట్టుబడి వున్నామని ఆయన అన్నారు. చంద్రన్న ముందడుగు కార్యక్రమంతో దళితుల జీవితాల్లో బంగారు వెలు గులు తీసుకు వస్తామన్నారు. ప్రతీ దళిత వాడకు వెళతామన్నారు. వారి సమస్య లను తెలుసుకుని పరిష్కరిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి అందిస్తామన్నారు. దళిత వాడలకు విచ్చేసినప్పుడు సమస్యలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బుచ్చ రాముడెడ్డి, కొల్లి సింహాచలం, పొడుగు కుమార్, దళిత నాయకులు నారాయణ, గణేష్, రాంబాబు, సూర్య కుమారి, కర్రి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో భీమిలికి చెందిన జస్మిత జ్యోతిర్మయికి బంగారు పతకం



భీమునిపట్నం: భీమిలీ పోర్టు స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో భీమిలి జె.జె.పవర్ జిమ్ క్రిడాకారిణి నల్లా.జస్మిత జ్యోతిర్మయి కి బంగారు పథకం గెలుచుకుంది.కాటా విబాగం లో పతకం కైవసం చేసుకుంది.ఈ పోటీలు షిటో రిమో షికో కామ్ కరాటే అసోసియేషన్,యునైటేడ్ షాటో కాన్ కరాటే డు జుదా సంయుక్త ఆద్వర్యంలో జరిగాయన్నారు. జ్యోతిర్మయి స్థానిక సెయింటాన్స్ ఇంగ్లీషు మీడియమ్ స్కూల్ లో ఆరవతరగతి చదువుతున్నది.జిమ్మ్ ట్రైనర్ ఎన్.శ్రీనివాసరావు,కరాటే కోచ్ వెంకటరమణ యాదవ్ లు జ్యోతిర్మయి ని అభినందించారు.

## సమయం కవి

### 'మహిమలు'

చతుర్ధశ భువన భారాన్ని
లోకహితం కొరకు మోయు ఆదిశేషుడు
ఆదిశేషుడను అవలీలగా
మూపున వహించు ఆది కూర్మమూర్తి
సముద్రమున కృంగిన భూమాతను
కోరలతో పైకెత్తి లోక హితం
గావించిన శ్రీ మహా విష్ణువు
లోక కంటకులను సంహరించి
దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, సాధుజన సంరక్షణ
దశావతారాల రూపంలో గావించిన శ్రీహరి
మహాత్ముల మహిమలు అనంతం

... కవిత రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : మాఘ; తిథి: సప్తమి మ. 12.33
స్వాతి మ. 3.57 వ.రా. 9.53ల 11.34

బుధవారం 07-02-2018

**మేషం** : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

**వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**మిధునం** : ఎల్‌ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

**సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

**తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

**వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

**ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

**మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

**మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

# ఏపి ఎంపీలు చేతకాని దద్దమ్మలు

### : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



అమరావతి : ఇంతవరకూ కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన ఏ ఒక్క విభజన హామీని కూడా నెరవేర్చలేదని, చేతకాని దద్దమ్మలైన ఎంపీల వల్లే కేంద్రం నుండి రాష్ట్రం ఏమి సాధించుకోలేకపోతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మంగళవారం ఒంగోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఐదు కోట్ల మంది ప్రజలు నిరసిస్తున్నారన్నారు. మన ఎంపీలు ఢిల్లీలో గాంధీజీ బొమ్మ ముందు నిలబడి ఫొటోలకు ఫోజులివ్వడానికి తప్ప వారి వల్ల ఒరిగిందేమి లేదంటూ ఆయన మండిపడ్డారు. ప్రజల్లో ఆగ్రహం వచ్చినప్పుడల్లా దానిపై నీళ్లు చల్లటం తప్ప ఇక్కడి నాయకులు మరో పని చేయటం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మరుగుదొడ్లు కట్టుకోమని శ్రీకాకుళం వెళ్లి ధర్నా చేస్తాననటం కాదు.. దమ్ము ధైర్యం ఉంటే డిల్లీ వెళ్లి మోదీ ఇంటి ముందు ధర్నా చేయాలని రామకృష్ణ అన్నారు. రాష్ట్రంలో డబ్బులు లేవంటూనే రెండు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఎలా ప్రవేశ పెడుతున్నారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అరచేతిలో వైకుంఠం చూపిస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని, రాష్ట్రానికి ఇద్దరు నాయుడులు అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో మా ఎజెండాకు తగ్గట్లుగా కలిసి వచ్చే పార్టీలతో వామపక్ష పార్టీల పొత్తు ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. బీజేపీ నేత సోము వీర్రాజుకు చంద్రబాబును తిట్టటం తప్ప మరో ఎజెండా లేదని, రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని వర్గాలు ఒకే తాటిపైకి వస్తున్నాయన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం ఎనిమిదవ తేదీన చేపట్టబోయే బంద్‌కు అన్ని వర్గాలు మద్దతు ఇస్తున్నాయి, కేంద్రం మెడలు వంచేందుకు రాష్ట్ర ప్రయోజనాల కోసం తెదేపా కూడా స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని రామకృష్ణ అన్నారు.



రాష్ట్ర సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ మల్లాది కృష్ణానంద్ అక్షరీకరించిన మన తెలుగు పెద్దలు పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సదరు కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు

## ఘనంగా రామాపురం నల్లమారమ్మ పండుగ

అనకాపల్లి : మండలంలో రామాపురం కోలనీలో నల్లమారమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుమారు 7 గ్రామాల ఆరాధ్య దైవమైన నల్లమారమ్మను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు, అధ్యక్షులు జ్యోతిర్ల గణేష్, తగు ఏర్పాట్లు చేసారు. అలాగే, భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసారు. ప్రసాద వితరణ చేసారు. అలాగే పట్టణంలో ప్రముఖులు, రాజకీయ నాయకులు, అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకన్న వారిలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ముత్తంశెట్టి మహేష్, పరుచూరి భాస్కరరావు, బుద్ద నాగజగదీష్, గుత్తా ప్రభాకరచౌదరి తదితరులు వీరికి ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# డి.పి.ఆర్.ఓ.ను రిలీవ్ చేయండి

## మొండికేస్తున్న రమేష్......మొఖమాటంలేదన్న తాఖీదు

విజయనగరం : జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారి (డి.పి.ఆర్.ఓ)ను వెంటనే రిలీవ్ చేయమని ఉన్నధికారుల నుంచితాఖీదులు వచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అయితే ఆ ఉత్తర్వులను అమలు చేయకుండా తనను విజయనగరంలోనే ఉంచాలని తాపత్రయపడుతున్న డిపిఆర్‌ఓ రమేష్ పలువురి జిల్లా ఉన్నతాధికారులను ప్రాధేయపడుతున్నారని తెలిసింది. ఒక వివాదాస్పదవ్యక్తిగా పేరుగాంచిన డిపిఆర్‌ఓపై ఇప్పటికే కొందరు అధికారులు, జర్నలిస్టులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల సమాచార శాఖ కమీషనర్‌కు కూడా ఫిర్యాదు చేశారు. అయినా ఇసుమంతైనా మార్పురాని డిపిఆర్‌ఓ ఇంకా తన తప్పిదనాలను కప్పిపుచ్చుకునేందుకు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. విజయనగరం ప్రెస్ క్లబ్‌నుజర్నలిస్టులకు అప్పగించమని ఇప్పటికే కోర్టునుంచి ఆదేశాలు వచ్చాయి. వాటిని ఏపియుడబ్ల్యుజె బృందం డి.పి.ఆర్.ఓ అందజేసేందుకు వెళ్ళగా నాకేం సంబంధం అని ముందు ఆ ఆదేశాలు తీసుకోవటానికి నిరాకరించారు. తరువాత కొందరు తిరస్కరణ వలనఉన్న వ్యతిరేక సాంద్రతను తెలపటంతో తీసుకున్నారు. అలాగే సమాచార కమీషను నుంచి దర్యాప్తు చేయమని కొందరు అధికారులను నియమించారు. వారు నేడో..రేపో జిల్లాకు రానున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే ఆయనను రిలీవ్ చేయమని రావటం వెనుక పెద్ద వ్యవహారమే ఉంది. అయినా తాను ఎందుకు మొండికేస్తున్నారో ఎవరికీ అర్థం కావటం లేదు. ఇంతకాలం తన ఇష్టారాజ్యాంగా సమాచార శాఖను వినియోగించుకుని ఇంకా దాహార్తి తీరలేదన్నట్లు వ్యవహరించటం ఎందుకో ఎవరికీ బోధపడటం లేదు. ఈ మధ్యకాలంలో సమాచార శాఖ వాహనాన్ని తమ సొంత అవసరాల నిమిత్తం శ్రీకాకుళం, విశాఖ పట్నాలకు వినియోగించుకున్నారు. ప్రభుత్వ డ్రైవరు ఉన్నప్పటికీ పొరుగుసేవల డ్రైవర్‌ను ఉపయోగించుకోవలసిన అవసరమేముందని ప్రశ్నిస్తున్నారు. తాను చేసిన తప్పిదనాలను కప్పిపుచ్చుకోవటానికి అందుకే పొరుగుసేవల డ్రైవరును ఉపయోగించుకుంటున్నారు. గురుజాడకోసం కేటాయించిన నిధులను ఇంతవరకూ పూర్తి స్థాయిలో లెక్కలను సమర్పించలేదని తెలిసింది. అదేవిధంగా కార్యాలయానికి వస్తున్న వివిధ దినపత్రికలను సుమారు 15వేల రూపాయలకు అమ్ముకుని ఆ లెక్కలు నేటివకూ చూపించలేదు. పైగా కార్యాలయ విషయాలను ఎవరైనా లీక్ చేస్వే నాకున్న ఉన్నతాధికారుల సంబంధాలమేరు వారిని సుదూరప్రాంతాలకు బదిలీ చేయిస్తానని హెచ్చరిస్తున్నారు. ఇటీవల ప్రకటన విషయంలో కూడా తనవారికి ఎక్కువ వడ్డించారని, మరికొందరికి శూన్యం హస్తం చూపించారని తెలిసింది. వీరి వ్యవహార శైలితో జిల్లాలో ఉన్న ఉన్నతాధికారులను తప్పుతోవ పట్టిస్తున్నారు. ఈ మద్య కాలంలో రాష్ట్ర విజిలన్స్ అధికారులు కూడా ప్రత్యేకంగా వీరిపై రిపోర్టులను పంపించినట్టు తెలిసింది.

## రాయితీ పాసులు గడువు పొడిగించండి

### రైల్వే జిఎంకు ఏపియుడబ్ల్యుజె వినతి

విజయనగరం : జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు మంజూరు అయ్యేవరకు రైల్వే రాయితీ పాసులను రెన్యువలు చేసే అవకాశం కల్పించాలని ఏపియుడబ్ల్యుజె విజయ నగరంజిల్లా శాఖ బృందం రైల్వేశాఖ(ఈస్టుకోస్టు) జనరల్ మేనేజర్ ఉమేష్‌సింగ్‌ను, డిఆర్‌ఓ మాధుర్‌ను కలిసి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన జనరల్ మేనేజర్‌ను విజయనగరం రైల్వేస్టేషనులో ఎపియుడబ్ల్యుజె బృందం కలిసి సమస్యను వివరించింది. రైల్వే రాయితీ పాసులు మంజూరైన తేదీ నుంచి రెండేళ్ల కాలపరిమితికి ఇస్తున్నారని, అయితే కాలపరిమితి ముగియకుండానే డిసెంబర్ 31వ తేదీతో వీటిని రద్దుచేయడం సరికాదని జర్నలిస్టులు కోరారు. గతంలో మాదిరిగానే రైల్వే పాసులు మంజూరు అయిననాటి నుంచి రెండేళ్లపాటు పాసులు చెల్లుబాటులోకి వచ్చేవిధంగా సహకరించాలని కోరారు. అందుకు రేల్వేశాఖ జీఎం ఉమేష్‌సింగ్ సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యపై రైల్వేబోర్డుతో చర్చించి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

రైల్వే జీఎంను కలిసినవారిలో ఎపియుడబ్ల్యుజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ఎస్.ఎస్.వి. ప్రసాదరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. మహాపాత్రో, హరీష్, జాతీయకార్యవర్గ సభ్యులు టి. రాధాకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై.ఎస్. పంతులు, వి.ఎస్.ఎన్. కుమార్, పాణిగ్రహిలతో పాటు యూనియన్ నాయకులు వి. సత్యనారాయణ, ఎల్. నరసింగరావు, పంచాది అప్పారావు, ఎం.ఎస్.ఎన్.రాజు, రామకృష్ణ, మంత్రిప్రగడ రవి, ఎం. విజయభాస్కర్, టి.వి.ఆర్.మూర్తి, దాలిరాజు, టి. రామకృష్ణ, సముద్రాల నాగరాజు, బి. చక్రవర్తి, జె. శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు

విజయనగరం:ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో అభయాంజ నేయునికి ప్రత్యేక పూజలు గావించారు. మంగళవారం ఉదయం 8 గంటలకు దేవాలయం అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదపండితులు మంగళాశా సనాలతో సింధూరం, తమలపాకులతో ప్రత్యేక పూజలను గావించారు. ఈ పూజలలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ డైరక్టర్ నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, ఆలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలో 400 కి.మీ. సి.సి.రోడ్లు నిర్మిస్తాం

### జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం : జిల్లాలో ఈ ఏడాది మార్చిలోగా 400 కిలోమీటర్ల మేరకు గ్రామాల్లో సిమెంటు రోడ్లు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 340 కిలోమీటర్ల సి.సి రోడ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ జిల్లాలో నాలుగు వందల కిలోమీటర్ల రోడ్లు నిర్మించనున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే రెండు వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన ఏభై రోజుల్లో రెండు వందల కిలోమీటర్ల రోడ్ల పనులు పూర్తిచేయాల్సి వుందన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో సి.సి.రోడ్ల నిర్మాణం పనులను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. గుర్ల మండలం గుజ్జింగవలస, చీపురుపల్లి మేజర్ పంచాయతీలోని విజయా కాలనీలో సి.సి. రోడ్ల నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణంలో పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలు, సిమెంటు సరఫరా తదితర అంశాలపై పంచాయతీరాజ్ ఇంజనీర్లు చంద్రమౌళి, ఇ.ఇ. శాస్త్రి తదితరులతో చర్చించారు. చీపురుపల్లి విజయాకాలనీలో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. స్లాగ్ సిమెంటును కూడా రోడ్ల నిర్మాణాలకు వినియోగించవచ్చున్నారు.

రోడ్ల నిర్మాణంలో సిమెంటు సరఫరాలో సమస్యలు వున్నాయని, స్లాగ్ సిమెంటు కూడా వినియోగించుకోవాలని చెబుతున్నట్టు పేర్కొన్నారు.

## మెరుగైన సౌకర్యాలకే అధ్యయనం

### రైల్వే జిఎం ఉమేష్‌సింగ్

విజయనగరం : ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్గించేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నామని.. వారి బద్రత, రవాణా సౌకర్యంపై అధ్యయనం చేస్తున్నామని ఈస్ట్‌కోస్ట్ రైల్వేజోన్ జనరల్ మేనేజర్ ఉమేష్‌సింగ్ తెలిపారు. మంగళవారం వార్షికతనిఖీల్లో భాగంగా విజయనగరం రైల్వేస్టేషనను సందర్శిం చారు. ముందుగా విశ్రాంతిని గదిని ప్రారంభించారు. తదనంతరం ఒకటవ, రెండవ ప్లాట్‌ఫారమ్స్‌ను పరిశీలించారు. హెరిటేజ్ బుక్‌నుచూసారు. ప్రయాణీకుల సైకర్యాలను అడిగారు. ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణ, ఇతర పనులు ఎంతవరకు వచ్చాయో పరిశీలించారు. ఇంకా పనులు వేగవంతం కావాలని సూచించారు. చాలా మేరకుసంతృప్తికరంగా పనులు సాగుతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనేరు ప్రమాద సంఘటనపై ప్రశ్నించగా అది ఇంకా దర్యాప్తులో ఉందన్నారు. అలాగే కోరమండల్ విజయనగరంలో హాల్ట్ కావాలని ప్రయాణీకులు కోరుతున్నారని ప్రశ్నించగా ఆ పరిస్థితి ప్రస్తుతానికి లేదని న్నారు. తదనంతరం విజయనగరం నుంచి పలాస వరకు ఉన్న స్టేషన్లను పర్యటించేందుకు బయలుదేరారు.

## అమ్మవారి గుడికి పోటెత్తిన భక్తులు



విజయనగరం:ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీశ్రీశ్రీపైడితల్లి అమ్మవారి దర్శనార్థం మంగళవారం భక్తులు పోటెత్తారు. కిక్కిరిసి క్తుల మధ్య కనకాంబరాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు బంటుపిల్లి వెంకటరావు, మూలా సాధూరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు పెద్ద ఎత్తున సమర్పించిన కమలాపళ్ళను నివేదించారు.

## పెట్రోల్ బంక్ సిబ్బందిపై దాడి

నర్సీపట్నం : నర్సీపట్నం జిసిసి పెట్రోల్ బంకు సిబ్బందిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని జిసిసి బంక్ ఇన్‌చార్జ్ పి.సత్యనారాయణ మంగళవారం టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సోమవారం రాత్రి సుమారు 12 గంటల సమయం దాటిన తర్వాత ఆరుగురు గుర్తు తెలియని వ్యక్తులు, పెట్రోల్ కొట్టించుకొనుటకు వచ్చి మా సిబ్బందిని కొట్టారన్నారు.

సిబ్బంది 100కు ఫోన్ చేద్దామని ఫోన్ తీసుకోగా దాన్ని పగులకొట్టారని, ట్యాబ్ కూడా పగులకొట్టారన్నారు. నోటికి వచ్చిన దుర్భాషలాడుతూ కుర్చీలతో ఇష్టం వచ్చినట్లు కొట్టారని, ఆఫీసు అద్దాలు కూడా పగుల కొట్టారన్నారు. సిబ్బంది వద్ద ఉన్న రూ.1009 నగదును పట్టుకుపోయారన్నారు. వీరిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఆశాలకు నెలకు రూ.6వేలు వేతనం చెల్లించాలని దర్నా



నర్సీపట్నం : 2017-2018 సంవత్సర బడ్జెట్‌లో నిధులు పెంచాలని, ఆశాలకు నెలకు రూ.6వేలు వేతనం చెల్లించాలని, కార్మికులుగా గుర్తించాలని, సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని ఆశ వర్కర్ల సంఘం జిల్లా కమిటీ మెంబరు లక్ష్మి డిమాండ్ చేశారు. వేములపూడి పిహెచ్‌సి వద్ద మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు 2018-2019 సంవత్సరంలో బడ్జెట్‌లో అవసరమైన నిధులు పెంచాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.6వేలు ఇవ్వాలన్నారు. అర్హులైన వారినిరెండవ ఏఎన్ఎంలుగా తీసుకోవాలన్నారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ సత్యవతికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల యూనియన్ లీడర్లు నాగమణి, అమ్మాజి, కె.లక్ష్మి, దుర్గ, అరుణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలి

యలమంచిలి రూరల్ : ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని టీడీపీ సోషల్ మీడియా విశాఖజిల్లా కోఆర్డినేటర్ వినీల్ అన్నారు. యలమంచిలి నియోజక వర్గం మునగపాకలో సోషల్ మీడియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినీల్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ఎవరైనా తప్పుడుగా మాట్లాడినా మనం వాటికి ఎదురు కామెంట్స్ చేయకుండా వారు చెప్పింది తప్పు అని నిరూపించాలని సూచించారు. పేస్‌బుక్, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియ జేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఎప్పటి కప్పుడు ప్రజలకు తెలియజేసే గొప్ప సాధనాలు ఈ వాట్సాప్, ఫేస్‌బుక్ అన్నారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**బిఎస్ఎన్ఎల్ మెడికల్ కార్డు పడిపోయింది**

యానాం అంబేద్కర్‌నగర్‌కు చెందిన గంటి విశానందరావు, S/o.రాముడు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి. ఆయనకు చెందిన బిఎస్ఎన్ఎల్ మెడికల్ కార్డు నేను ఆఫీస్ పని నిమిత్తం తీసుకొని వెళ్ళినప్పుడు పడిపోయినది. ఆ కార్డు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

ఇట్లు
శ్రీమతి గంటి మంగయ్యమ్మ
W/o. గంటి విశానందరావు (లేటు),
డోర్ నెంబరు 2-2-007,
అంబేద్కర్‌నగర్,
యానాం - 533464,
సెల్ నెంబర్ 9032623086.

## పారదర్శకంగా ఓటరు జాబితా

### తహసీల్దార్ అప్పలనాయుడు

రోలుగుంట : పారదర్శకంగా ఓటు జాబితా సిద్ధం చేయాలని రోలుగుంట తహసీల్దార్ అప్పలనాయుడు అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో అంగన్వాడీ, రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో మృతి చెందిన వ్యక్తుల పేర్లు వలస వెళ్లిన వారి పేర్లు క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఇంటింటికి వెళ్లి మార్పులు, చేర్పులు చేయాలన్నారు.

జనవరి 1 నాటికి 18 సంవత్సరాల నిండిన వారికి ఓటర్లను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి చైనులు పాల్గొన్నారు.

## జీవన ప్రమాణాల పెంపునకు రుణాలు

కొయ్యూరు : స్త్రీనిధి ద్వారా జీవన ప్రమాణాల పెంపునకు రుణాలు మంజూరు చేయనున్నట్లు చింతపల్లి ప్రాంతీయ సమన్వయకర్త సత్యనారాయణ చెఉప్పారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. స్త్రీనిధి ద్వారా ఒక్కొక్కరికి రూ.లక్ష వరకు రుణం మంజూరు చేస్తామన్నారు. రుణంగా మంజూరైన మొత్తంతో పోషక విలువలున్న పిండి వంటలు తయారు చేసి విక్రయాలు చేయాల్సి ఉంటుందన్నారు. పంచాయతీలో ఒకరికే రుణం మంజూరు చేయాలన్న నిబంధన ఉందన్నారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

## తాటాకు ఇల్లు దగ్ధం



కాలిపోయిన డబ్బులను చూపిస్తున్న బాధితురాలు మామిడి సత్యవతి

నాతవరం : సోమవారం రాత్రి నాతవరంలో తాటాకు ఇల్లు దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే నాతవరం గ్రామానికి చెందిన మామిడి సత్యవతి అనే వృద్దురాలు బగ్గుల పొయ్యిపై వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు తాటాకు ఇల్లు మంటలు అంటుకోవడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో దాచుకున్న పింఛన్ డబ్బు, రేషన్ కార్డు, ఆధార్‌కార్డులు, వంట సామగ్రి తదితర వస్తువులు కాలిపోయాయని వాపోయింది. ఈ మేరకు గ్రామస్థులు మంటలను అదుపు చేశారు.

తన భర్త గతంలో చనిపోయాడని, పింఛన్ సొమ్ముతోనే జీవనం సాగిస్తున్నానని, అవి కూడా కాలిపోయాయని, ఉన్న ఇల్లు మంటల్లో కాలిపోయిందని, తనను ఆదుకోవాలని ఆమె కోరింది.

## సమస్యలు పరిష్కరించాలని ఆశ కార్యకర్తల ఆందోళన





ఆందోళన చేస్తు ఆశ కార్యకర్తలు

రావికమతం : సమస్యలు పరిష్కరించాలని కొత్తకోట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశ కార్యకర్తలతో వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు.

ప్రభుత్వం అవలం భిస్తున్న మొండివైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఆశ వర్కర్ల యూనియన్ సిఐటియు పిలుపు మేరకు ప్రతీ పిహెచ్‌సి ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఆశ కార్యకర్తలకు 2018-2019 బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం ఆరువేలు చెల్లించాలని కార్మికులుగా గుర్తించి పనికి తగ్గ వేతనం కల్పించాలని కోరారు. అర్హులు కలిగిన వారికి ఏఎన్ఎంలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లవెల్లి లక్ష్మి, కె.ఆదిలక్ష్మి, సాలాపు లలితకుమారి, మంగ, ఎన్.లక్ష్మి, సుమారు 60 మంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమరసత సేవ పౌండేషన్ ధర్మ ప్రచారం



రోలుగుంట : సమరసత సేవ పౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటా ధర్మప్రచారం చేశారు. వడ్డిప, రాజన్న పేట, రత్నంపేటలో ఈ కార్యక్రమం నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచార సమితి టిటిడి సహాయంతో ప్రచారం చేశారు. మండల ధర్మప్రచారకర్త జి.సత్తిబాబు, మండల కన్వీనర్ కె.సంజీవరావు, బి.దేముడు, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**IA 315/16 OS 179/08**

వంగలపూడి మంగ ...పిటిషనరు/వాది

పాలూరి కన్నబాబు వ॥లు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

**IA నోటీసు**

To
R6 శ్రీమతి గెడ్డమూరు సూర్యకుమారి @ బుజ్జి
W/o. శ్రీనివాసరావు
D.No.2-4-2,
ప్రైమరీ హైస్కూల్ ప్రక్కన
మోసయ్యపేట, పాయకరావుపేట మండలం
విశాఖ జిల్లా.

పై నెంబరు పిటిషనులో మీరు లేటు పొడగట్ల నూకరాజు గారి ముఖ్య వారసురాలు అయినందున దావాలో మిమ్ములను పార్టీలో చేర్చమని కోరుచూ పిటిషను దాఖలు చేయగా మీకు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా అనేక పర్యాయములు పంపినను మీరు ఉద్దేశపూర్వకముగా అందుకోనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయడమైనది. కావున పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు వారి ఎదుట **తే 09-02-2018ది ఉదయం 10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు విచారించి తగు తీర్మానం చేయుదురు.

(By Order)

శ్రీమతి S.V.లక్ష్మి
B.హరి శంకరరావు
అడ్వకేటు
యలమంచిలి
ఫోన్ నెం: 08931 231345
9247895643.

యలమంచిలి
తే 06-02-18ది

# గవర్నర్ నరసింహన్, పవన్ కల్యాణ్‌ను కలిసిన మంత్రి మల్లాడి





యానాం : రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, బిసిలకు జరుగుతున్న అన్యాయంపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు బిసి, మత్స్యకార సంఘాల ప్రతినిధులు తెలుగురాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ రాజునరసింహన్, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ని కలిసి వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు వినతి పత్రం అందచేశారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని నదీ, సముద్రాలపై నిత్యం జీవన పోరాటంచేసే మత్స్యకారులకు న్యాయం చేయాలన్నారు. అర్థికంగా, సామజికంగా సంవత్సరాలతరబడి వెనుకబడి ఉన్న మత్స్యకార కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడంవలన వారికి న్యాయం కలుగుతుందని మంత్రి మల్లాడి అన్నారు. జనసేన కార్యాలయంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌తో భేటీఆయ్యి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మత్స్యకారులను ఎస్టీ జాబితాలోకి చేరుస్తామని ఎన్నికల హామీలో బహిరంగ ప్రకటనలుచేసి ఎన్నికలలో విజయం సాధించిన తరువాత మత్స్యకారులను మర్చిపోయారన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చుకునేలా తమకు మద్ధతు ఇవ్వాలని కోరారు. అలాగే 44 కులాలు ఉన్న బిసిలకు కేవలం 25 కులాలు మాత్రమే లబ్ధిచేకూరుతుందని మిగతా కులాలకు అన్యాయం జరుగుతొందన్నారు. ఎపీలో చంద్రబాబు కాపులను బిసిలో చేర్చడంవలన బిసిలకు మరింత అన్యాయం జరుగుతుందని దీనిపై ఇప్పటికే విశాఖపట్నం, కాకినాడ, భీమవరం, అమరావతి ప్రాంతాలలో భారీ సభలు నిర్వహించి వివరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం గుర్తించి బిసిలకు, మత్స్యకారులకు న్యాయం జరిగేలా జనసేన పార్టీ తరుపున సహాయ సహకారాలు అందించాలని కోరారు. దేశ వ్యాప్తంగా మత్స్యకారులను ఎస్టీ చేర్చడానికి తన పూర్తి మద్ధతు ఇస్తానని జనసేన నేత పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇప్పటివికావని స్వాతంత్ర్య రాకముందు నుండి మత్సకారులు ఎదుర్కొంటున్నారన్నారు. జనసేన పార్టీతరుపున సమస్యలపై పోరాటానికి సిద్ధం అన్నారు. బిసి కులాల ఇబ్బందులపై తాను త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిసి సంఘాల మహానాడు కన్వినర్ కుడుపూడి సూర్యనారాయణ, యాదవల సంఘ అధ్యక్షుడు కుండలసాయి, నేషనల్ బిసి ప్రజాసంఘం అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు, సాలూరి రామకృష్ణయ్య, జివిఆర్ నారగోని, కె. కొండలరావు, యానాదయ్య, కె.ఎన్.మూర్తి, జయప్రకాష్, వాసంసెట్టి గంగాధర్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ జోసఫ్‌కు ఘనంగా సత్కారం

తాళ్లరేవు : అనునిత్యం ప్రజలకు ఇతోధికంగా సేవలు అందిస్తున్న తాళ్లరేవు తహశీల్దార్ లోదాజోసఫ్‌కు ఘనంగా సత్కారం జరిగింది. మంగళవారం ఉదయం తాళ్లరేవు మండల అభివృద్ధి కార్యాలయంలో అభివృద్ధి అధికారి సిహెచ్ చినబాబు అధ్యక్షతన డిఆర్‌వోలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు దుశ్శాలువ, పూలమాలలు, మెమోంటాలతో సత్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా సత్కరించారు. వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సమక్షంలో ఎంపిపి టేకుమూడి అనంత లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జోసఫ్ మాట్లాడుతూ అవార్డులు కన్నా ప్రజల ఆధరాభిమానాలే తృప్తిని ఇస్తాయాన్నారు. మండల ప్రజలు చూపిస్తున్న ఆధరాభిమానాలను ఎన్నటికీ మరువనన్నారు. ప్రజలకు ప్రభుత్వం ద్వారా సేవచేసే అవకాశం దక్కడం గర్వంగా ఉందన్నారు.

## ఆడపిల్లంటే చులకనభావన తగదు




యానాం : ఆడపిల్లంటే చులకనభావన తగదని కట్నం తీసుకోకుండా ఆడపిల్లల తల్లిదండ్రులకు, మగ్గపిల్లల తల్లి దండ్రులకు బాసటగా నిలిచినట్లయితే వరకట్నం గూర్చి బయపడే పరిస్థితి ఉండదని లయన్స్ క్లబ్ కార్యదర్శి మమూడి వీర నాగప్రసాద్ అన్నారు. యానాం స్త్రీ, శిశుసంక్షేమ శాఖ సహకారంతో ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సోసైటీ, చైల్డ్‌లైన్ సంస్థ సంయుక్తంగా చిల్డ్రన్ ఆడిటోరియంలో బేటీబచావో, బేటీపడావో అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే రవింద్ర నగర్, వెంకట్ నగర్, కొత్త బస్టాండ్, కామిశెట్టి వారి వీధి, అంబేద్కంర్ నగర్, సీతమ్మపేట, తోటవారి వీధి, పాతబస్టాండ్‌లో ర్యాలీ నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన బాలికలు బేటీబచావో, బేటీపడావోపై ఇంటింట ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సోషల్‌వెల్ఫేర్ అధికారి చింతారామజోగి, బి. శ్రీనివాసరావు, అంగన్‌వాడి టీచర్లు, డ్వాక్రాగ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత తేజం కాదు చంద్రబాబు-దళిత ద్రోహము



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక రావిచెట్టు సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ నేతృత్వంలో స్ధానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు ఆద్వర్యంలో మంగళవారం దళిత తేజం కాదు చంద్రబాబు-దళిత ద్రోహము అనే అంశంపై ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ దళిత తేజం కాదు చంద్రబాబు దళిత ద్రోహము అనే కర పత్రాలను కార్యకర్తల సమక్షంలో విడుదలచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ పేరుతో మాల మాదిగల మధ్య చీలిక తీసుకొచ్చి అభివృద్ధికి ఆమడ దూరంలో దళితులను దెబ్బతీసిన చంద్రబాబుకు దళితులు అంటే ఎప్పుడూ చులకన మరియు ఎస్సీల ఓట్లతో గద్దెనెక్కిన ఈ చంద్రబాబు ఎస్సీలుగా పుట్టడం ఎవరైనా కోరుకుంటారా అనడం ఎస్సీలకు తెలివి ఉండదు అనడం ఎస్సీల మనోభావాలను దెబ్బతీయడమే అదేవిధంగా రాష్ట్ర క్యాబినేట్‌లో మంత్రిగా ఉన్న ఆదినారాయణ రెడ్డి దళితులు శుభ్రంగా ఉండరు స్నానాలు చేయరు అనడం కూడా దళితుల మనోభావాలు దెబ్బతీయడమే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పరోక్షంగా దళితుల మధ్య అంతరాలు పెంచుతూ విడుదల చేసిన జీవో నెం -25 ద్వారా దళితుల హక్కులకు భంగము కలిగించడం అదేవిధంగా రాష్ట్రంలో అత్యధిక కాలము ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకు దళితులు అంటే ఎప్పుడూ చులకనే అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శెట్టిబత్తుల.కుమార్ రాజా, సరమర్ల.మధుబాబు, కొండపల్లి.అప్పారావు, బివిస్వీ ప్రసాద్, బత్తుల. రవికుమార్, తాటిపాక.కృష్ణ, దడాల.సతీష్, బండారు. అర్జునరావు, గణేశిల.బాబ్జి, దారా. వెంకటరమణ, రాయి.శ్రీను, బొబ్బిలి.వెంకన్న, మరపల. చంద్రరావు, వెదురుపాక.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌ను ప్రజలు ఆదరిస్తున్నారు - ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : ప్రజాదర్బార్‌ను ప్రజలు ఆధరిస్తున్నారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. విశాఖ దక్షిణం, 25వ వార్డు, ఎంవిడిఎం పాఠశాల ఎదురుగా పేదప్రజల కోసం ప్రత్యేక ప్రజాదర్భార్ నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులో ఉన్న నాలుగు నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే స్వంత నిధులు రూ. 8 వేలు అర్థిక సహాయం అందించారు. ప్రజల కోరిక మేరకు అర్హులైన పేదలందరికీ గృహాలు అందించడం జరుగుతుందన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు అందించే ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాదర్భారులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి దానేష్, కొల్లి సింహాచలం, మైలపల్లి శ్రీను, తిత్తి సాయిబలరాం, హనీఫ్, బెహరా వెంకటరత్నం, బుచ్చా రాముర్డెడ్డి, బాపూ ఆనంద్, కోటం శెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శిరస్త్రాణం ధరించి వాహనాలు నడపాలి

పెద్దాపురం : వాహనాలు నడిపేవారు విధిగా శిరస్త్రాణం ధరించాలని పెద్దాపురం ఎస్ఐ కృష్ణభగవాన్ తెలిపారు. స్థానిక ఎస్‌కెకెఎం కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాణాలలో ఎక్కువ మరణాలు సంభవించడానికి ప్రధాన కారణం శిరస్త్రాణం లేకపోవడమేనని అన్నారు. తప్పనిసరిగా వాహనదారులు తలకు శిరస్త్రాణం ధరించాలని కోరారు. కళాశాల డైరెక్టర్ చక్రం మాట్లాడుతూ విద్యార్థులు అందరికి ఆదర్శంగా ఉండాలన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన ఎపిఇఆర్ సి చైర్మెన్ జి.భవానీ ప్రసాద్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని మంగళవారం ఎపిఇఆర్ సి చైర్మెన్ జి.భవానీ ప్రసాద్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు మహాదాశీర్వచనము అనంతరం శ్రీ స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ,గణపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

రావులపాలెం : మండల పరిధి వెదిరేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు. స్కూల్లో చదువుచున్న 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్‌ను రిటైర్డ్ జాయింట్ సెక్రటరి కీ॥శే॥ గుత్తుల రామమూర్తి పేరున రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కె. నాగభూషణం మాస్టారు అందజేసారు. ఈ సందర్భముగా నాగభూషణం మాస్టారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మోహనరావు, ఎస్.ఎమ్‌సి కోఆప్టెడ్ సభ్యులు దండు సుబ్బరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఆసుపత్రి నందు ఉచిత దంతవైద్యశాల ప్రారంభం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధి నందు భక్తులు, గ్రామ ప్రజల సౌకర్యార్ధం నిర్వహిస్తున్న దేవస్థానం ఉచిత వైద్యశాల నందు రాజానగరం జియస్ యల్ దంతవైద్యశాల వారి ప్రోద్భలముతో స్ధానిక ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల.సుబ్బారావు అధ్యక్షతన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల.మాణిక్యలరావుచే మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇవో ఎమ్.జితేంద్ర,పిఆర్వో తులా. రాముడు, దేవస్థానం వైద్యాధికారి డా.పాండురంగారావు మరియు దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత.రాజబాబు, యడ్ల. బేతాళుడు, యనమల.రాజేష్, సింగిల్ దేవి.సత్తిరాజు, అవసరాల. వీర్రాజు, కొత్తా.వెంకటేశ్వరరావు, మండల వైస్ ఎంపిపి బొమ్మిడి. సత్తిబాబు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు, రాజాల. చిట్టిబాబు, బలువు.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నత్రజని వినియోగం తగ్గించాలి - ఏ.ఓ. రమేష్ కుమార్

ఆలమూరు : చలి వాతావరణం పెరుగుతున్నందున వరిలో అక్కడక్కడ అగ్గి తెలుగు వ్యాప్తి చెందుతుందని దీనికి నత్రజని వినియోగం తగ్గించాలని మండల వ్యవసాయాధికారి కె.వి.ఎన్. రమేష్ కుమార్ తెలిపారు. మండల పరిధి పెదపళ్లలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఓ. రమేష్‌కుమార్ మాట్లాడుతూ వరిలో ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న అగ్గితెగులు నివారణకు ఐసోప్రోటోలిన్ ఎకరానికి 320 మి.లీ. 400లీటర్లు నీటితోను లేదా బీమ్ ఎకరానికి 180 గ్రా॥లు 400 లీటర్లు నీటితో కలిపి పిచికారి చేయాలని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీలక్ష్మి, రైతులు గొడవర్తి నాగేశ్వరరావు, యన్నన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన



డిజిటల్ క్లాసులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం : ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండల పరిధి జిత్తుగపాడు ఎమ్‌పిపి స్కూల్లో మంగళవారం ఆనందలహరి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భముగా విద్యార్థులకు టెక్నాలజీతో విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం సమకూర్చిన ఎడ్యుకేషనల్ ట్యాబ్ నోట్ ప్యాడ్‌ను ఆయన ప్రారంభించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపేలా శ్రద్ద తీసుకోవాలన్నారు. ఆనందలహరి కార్యక్రమంతో ప్రతి స్కూల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్ పిటిసి సాకా ప్రసన్నకుమార్, సర్పంచ్ కుడిపూడి వెంకటేశ్వరరావు, దండు వెంకట సుబ్రహ్మణ్య వర్య, మండల విద్యాశాఖాధికారి ఎం. హరి ప్రసాద్, పాఠశాల ఎస్.ఎం.సి. చైర్మన్ ఎస్. కుమారి, సీఆర్పీలు ఎం.నాగరాజు, ఎం.రాజేంద్ర ప్రసాద్, ఎం. శ్రీనివాస్, ఉపాధ్యాయులు కె. కింగ్, జి. నాగేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్దేశ్వరస్వామివారి ఆలయ వార్షికోత్సవం



అమలాపురం : అమలాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీసిద్దేశ్వరస్వామివారి ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు కారుపర్తి తేజోశర్మ, పడవల గణపతి సమక్షంలో విశేష పూజాభిషేకాలు నిర్వహించారు. వాస్తుపూజ, హోమం తదితర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఆసుపత్రి అభివృద్ధికి రూ. 35వేలు "చల్లా" బహూకరణ



ఆలమూరు : మండల కాపుసంఘం నాయకుడు, రాష్ట్ర వైయస్సార్‌సిపి సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు 52వ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేసి ఆసుపత్రి అభివృద్ధి నిమిత్తం ఆయన తల్లి చల్లా మునీశ్వరమ్మ చేతుల మీదుగా రూ. 35వేలు చెక్కును అందజేసారు. చల్లా స్వగృహంలో మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపుసంఘం సభ్యులు, చల్లా ప్రభాకరరావు యూత్, ఆటోయూనియన్ వారు ప్రభాకరావుచే కేక్ కట్‌చేయించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వైట్ల సత్యనారాయణ (జొన్నాడ అబ్బు), వైద్యాధికారిణి కె.కన్యాకుమారి, కాపు సంఘం ప్రతినిధులు, రామానుజుల శేషగిరిరావు, చల్లా సత్యనారాయణ (నానాజీ), చల్లా భూషణం, ఎలుగుబంట్ల సాయిబాబు, డి.పి.రావు, కాపు సంఘం సభ్యులు, ఆటోయూనియన్ సభ్యులు, యువత, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గజపతుల కోటలో గంటా పాగా?!

## పొమ్మనలేక క్యార్యకర్తలే పొగ....




విజయనగరం : అలవికాని చోట అధికులమనరాదని సామెత..అది సరిగ్గా ఇనఎఛార్జిమంత్రి గంటావారికి ఇంకా వంటపట్టలేనట్టుంది. కాదంటే ఏమిటండీ..ఎంత పార్టీలో కీలకపదవి చేపట్టినా..అశోకఎగజపతిరాజుగారి దగ్గర గంతులెస్తే ఎలా? రాజుగారికి ఇంకా చిర్రెత్తలేదు కానీ, అదే వచ్చిందంటే గంటా వారు నేరుగా ఇంటికి వెళ్ళక తప్పదు. విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ రాజకీయాలు గాడి తప్పుతున్నాయా? తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక సామాజిక వర్గం నాయకులు వైకాపా ముఖ్యనేతలతో చెలిమి చేస్తున్నారా? తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు వేరు కుంపటి రాజేస్తున్నారా...? జిల్లాలో ఇటీవల కాలంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే ఔననే సమాధానం వస్తుంది. నిన్నమొన్నటి వరకు విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట. తెలుగుదేశం పార్టీలో నెంబర్ 2గా చలామణి అవుతూ ఉత్తరాంధ్ర రాజకీయాలకు దిక్సూచిగా మారిన కేంద్రమంత్రి పి. అశోక్‌గజపతిరాజు వెనుక కొన్ని తెలియని శక్తులు ఆయన ప్రాభవానికి గండికొట్టాలని చూస్తున్నారు.

**'గంటా'పథం**

తెలుగుదేశం పార్టీ అంటే అశోక్‌గజపతిరాజే. అందుకనే ఆ పార్టీ కార్యాలయం కూడా అశోక్‌బంగ్లానే. జిల్లాలో పార్టీ పరంగా జరిగే ఏ కార్యక్రమమైనా అశోక్ కనుసన్నల్లోనే జరిగేది. అశోక్ అంగీకారం లేకుండా పార్టీ పరంగా ఏ మార్పు గానీ, చేర్పు గానీ జరిగేది కాదు. అశోక్ బంగ్లాలోనే తెలుగుదేశం పార్టీ విధివిధానల రూపకల్పన, పార్టీపదవుల పంపకం సాగేది. అటువంటిది ఇటీవల కాలంలో పరిస్థితి మారింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా పక్క జిల్లాకు చెందిన గంటా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి కుడి ఎడమైంది. ఇది రాజకీయం కాబట్టి కుడిఎడమైందని సర్దుకుపోవటానికి లేదు. అప్పుడప్పుడే గంటా జిల్లాకు వచ్చినప్పటికీ 24గంటలూ జిల్లా రాజకీయాలపై సదరు ఇన్‌ఛార్జి మంత్రి మూడో కన్ను వేసినట్లు ఇక్కడ పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. జిల్లాలోని గజపతినగరం, విజయనగరం ఎమ్మెల్యేలు కె.ఎ.నాయుడు, మీసాల గీత నేరుగా గంటాతోనే రాజకీయసంబంధాలను కొనసాగిస్తున్నారనేది బహిరంగ రహస్యం. జిల్లాలో ఏమి జరిగినప్పటికీ ఆ సమాచారం సెకన్లలో గంటాకు చేరిపోతోంది. పార్టీ పరమైన అంశాలు కూడా గంటా దృష్టికి వెళుతున్నాయి. ఈ విషయాలని సాక్షాత్తు అశోక్‌బంగ్లా కోటరీ సభ్యులే కోడై కూస్తున్నారు. దీనికి తోడు ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిసైతం ఇటీవల కాలంలో గంటాతో రాజకీయ అనుబంధం పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకు వేపాడ రాజకీయాలు ఆమెకు బాగా కలిసివచ్చాయి. జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి జెడ్పీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తున్న వేపాడ మండలంలో నెలకొన్న పరిస్థితులే ఇందుకు నిదర్శనం. వేపాడ మండలంలో గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల అమలు అంతంతమాత్రమే. ఈ పనులను ప్రతిపాదించి ఆమోదించడానికి ఇన్‌ఛార్జి మంత్రి అంగీకారం ఉండాలి. సరిగ్గా ఇదే అంశం ఆ మండలం నియోజకవర్గమైన ఎస్‌కోటకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి రాజకీయంగా బాగా కలిసివచ్చింది. ఇదే అవకాశంగా కోళ్ల బహిరంగంగానే గంటా'పథం'లోకి వెళ్లినట్లు అయింది. అందుకే జిల్లాలో ఒక విచిత్రమైన రాజకీయపరిస్థితిని జెడ్పీ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ఉపాధిహామీపథకం జెడ్పీ ఛైర్‌పర్సన్ పర్యవేక్షణలో అమలుకావాలి. కానీ పనులు అంగీకారం మాత్రం ఇన్‌ఛార్జి మంత్రికి అప్పగించారు. దీంతో తన సొంత మండలంలో కూడా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉపాధిహామీ పనులకు హామీ ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది.

**అంతకంతకు దూరం**

అందరూ అనుకుంటున్నట్లే కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజుకు ఈ తరహా రాజకీయాలు ఒంటపట్టవు. ఆయన ముందునుంచి తనదైన బాణిలో ముందుకు అడుగువేసేవారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు దగ్గర ఆయనకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. అందుకనే ఆయన ఏనాడూ కూడా, ఏ రకంగానూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ ప్రస్తుతం గంట మార్పు రాజకీయంతో అశోక్ కోటకు బీటలు పడుతున్నాయి. ప్రస్తుతం పార్టీలోనే ఒక సామాజిక వర్గం గంటాకు దగ్గర అవుతోంది. ఈ పరిస్థితులను ఆకళింపు చేసుకునే స్థితిలో అశోక్‌బంగ్లాలేదు. ఎందుకంటే కేంద్రమంత్రి కావడంతో అశోక్ పూర్తిస్థాయిలో జిల్లా రాజకీయాలపై దృష్టిసారించలేకపోతున్నారు. మరో మంత్రి సుజయకృష్ణ రంగారావు పార్టీపరంగా ఉన్నా లేనట్లే. ఆయన కూడా అశోక్ ప్రాపకంపైనే ఆధారపడివున్నారు. ఆయన పనితీరు అంతంతమాత్రమే. జిల్లాకు వచ్చామా, పర్యటించామా, వెళ్లామా అన్న తీరులోనే సుజయకృష్ణ పనితీరు ఉంటుంది. ఈ నేపథ్యంలో పార్టీకి చెందిన మరో సామాజిక వర్గం మొన్నటి వరకు కాంగ్రెస్‌లో ఒక వెలుగువెలిగి, నిన్న వైకాపాలో చేరి ఉనికి కోసం ఉవ్విళ్లూరుతున్న ఓ ముఖ్యనేతకు దగ్గర అవుతున్నారు. గంటా హవాను ఎదుర్కోవాలంటే అశోక్‌బంగ్లా రాజకీయం సరిపోదని వీరు అభిప్రాయపడుతున్నారు. ఈ కారణంగానే సదరు ముఖ్యనేతకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పార్టీ గుట్టు ఇప్పుతున్నట్లు సమాచారం. మొత్తం మీద జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలకు కేంద్రబిందువైన అశోక్‌కోటలో గంటా పాగా వేసినట్లేనని ఘంటాపథంగా ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులే చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీలో ఏయే మార్పులు చోటుచేసుకుంటాయన్నది వేచిచూడాల్సిందే.

## హత్య కేసులో మరో ముద్దాయి అరెస్టు



విశాఖ క్రైం : యోగా టీచర్ పాలమరశెట్టి వెంకటరమణ హత్యకేసులో పరారీలో ఉన్న మరో నిందితుడు పుణ్య బత్తుల రమేష్ ను అరెస్ట్ చేసిన ఎయిర్పోర్ట్ జోన్ పోలీస్ లు.ఈ మేరకు పేరు పర్ జోన్ పోలీస్ స్టేషన్లో సిఐ మళ్ల శేషు మాట్లాడుతూ గడిచిన శుక్రవారం జరిగిన హత్య కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయగా ప్రధాన నిందితుడు కిలపర్తి వెంకటరమణ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. మరో నిందితుడు వియాత్నంలో ఉండగా పరారీలో ఉన్న రమేష్ ను ఈ రోజు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ మేరకు ఎయిర్పోర్టు జోన్ సిఐ మళ్ల శేషు మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు నరసింగరాజు నాగేశ్వరరావు జె సురేష్ పాల్గొన్నారు.

## టౌన్ లెవల్ పెడరెషన్ ఎన్నిక ...



కంచరపాలెం : డ్వాక్రా గ్రూప్ లకు సంబంధించి టౌన్ లెవల్ పెడరెషన్ ఎన్నికలు జివిఎంసి 38 వ వార్డు పరిధి అల్లూరి సీతా రామరాజు నగర్ కమ్యూనిటీ హాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు నిర్వహించారు .ఈమేరకు 37 , 38 , 39 ,40 వ వార్డు లకు సంబంధించి టి.ఎల్ .ఎఫ్ సభ్యుల ఎంపికకు నిర్వహించిన ఓటింగ్ లో డ్వాక్రా గ్రూప్ ల ద్వరా ఎంపిక కాబడిన 47 మంది ఎస్ .ఎల్ .ఎఫ్ సభ్యులు పాల్గొని టి.ఎల్ .ఎఫ్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈమేరకు టి.ఎల్ .ఎఫ్ అధ్యక్షురాలిగా 37 వ వార్డుకు సంబంధించి కృష్ణవేణి, ఉపాధ్యక్షురాలిగా 40 వ వార్డు కు సంబంధించి పద్మలత, కార్యదర్శి గా 39 వ వార్డు కు సంబంధించి పైడి పుణ్యవతి , సహాయక కార్యదర్శి గా 39 వ వార్డు కు సంబంధించి ఎం .సుగుణ , కోశాదికారి గా 38 వ వార్డు కు సంబంధించి టి.సుజాత ఎంపికయ్యారు . కార్యక్రమాన్ని జివిఎంసి జోన్ -4 ఎ.పి.డి . చిట్టి బాబు పర్యవేక్షించారు.

## అన్యమత ప్రచారకులను అడ్డుకున్న శివశక్తి బృందం

**- బట్ట బయలైన సత్య సందేశ కేంద్ర మరియు దాని అనుబంధ సంస్థల గుట్టు రట్టు**

**- అమయక ప్రజలను మత మార్పిడి చేస్తున్న దొంగ ముఠాలు**



కాకినాడ: అమాయక ప్రజలను భగవద్గీత పారాయణ ముసుగులో భగవద్గీత శ్లోకాలు చెబుతామని హిందువులను ఇస్లాంలోకి మార్చే మాఫియా ముఠా దొంగలను శివశక్తి బృందం వారు సంపత్ నగర్ కొండ గుంటూరు గ్రామాలలో అడ్డుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది సత్య సందేశ కేంద్రం (ఎవీజ) మరియు దాని అనుబంధ సంస్థలు తొలుత అమాయక హిందువులకు దగ్గర కావడానికి భగవద్గీత ప్రవచనాలు చెబుతామని హిందువుల మధ్యకు బైబిల్, ఖురన్, వీటితోపాటు భగవద్గీత ఈ మూడు సారాంశాలు ఒక్కటే అని బోధిస్తారు తరువాత బోధనా కాలం కొంత గడచిన తరువాత హిందువుల బలహీనతలను తెలుసుకుని సమయం కోసం వేచిన పంది వలె హిందువులపై బురద జల్లి మా ఖురన్ గొప్పది మా దేవుడు గొప్పవాడు మీ దేవుడు పాత దేవుడు మా దేవుడు కొత్త దేవుడు అని మాటలతో మభ్య పెట్టి మత మార్పిడి చేస్తున్నారని శివశక్తి బృందం వారు తెలిపారు అంతే కాకుండా ఇస్లాం మతం చేసే అన్ని కార్యకలాపాలు హిందువులతో చేయిస్తున్నారని మతం స్వీకరించకపోతే ఇస్లాం మిమ్మలను స్వర్గం అనే ప్రదేశానికి తలుపులు తెరవవని,ఇస్లాం స్వీకరిస్తేనే స్వర్గ తలుపులు తెరవ బడతాయని అమాయక హిందువులను మత మార్పిడి చేస్తున్నారని మతం మారిన హిందువులు వాళ్ళ విధి విధానాలు, సంప్రదాయాలు,నచ్చక మేము హిందూ మతంలోకి పోతాము అని మొరపెట్టుకుంటే ఇస్లాంను ధిక్కరించి వెళ్లినట్లైతే మీరు ప్రాణాలతో ఉండరని వాళ్ళను బెదిరిస్తున్నారనే ఆరోపణలు ఈ ఎవీజ, మరియు,దాని అనుబంధ సంస్థలపై కొక్కలలుగా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు

వీళ్లు ఎక్కడి వారు?వీళ్ళ ఉద్దేశ్యం ఏమిటి? అనే వివరాల్లోకి వెళ్లినట్లైతే వీళ్ళు కాకినాడ,ఏపిఎస్పీకి, రేపూరు, కొవ్వాడ,గంగనాపల్లి,కరకుదురు గ్రామాలకు చెందినవారిగా తెలిసింది పైగా వీళ్ళు చెబుతున్న నీతులకు ఎవరైనా సరే ముక్కు మీద వ్రేలు వేసుకోవాలిసిందే ఎవరు మతం మార్చారు?మేము మార్చలేదు అంటున్నారు పైగా మరి ఈ ఫొటోస్ సంగతి ఏమిటి అని ప్రశ్నను సంధిస్తే ఆ గ్రూపు వారే చెప్పాలని సమాధానం తల పొగరుగా సమాధానం వచ్చింది

పైగా భగవద్గీత,వేదాలను సమర్ధిస్తూ కొన్ని పుస్తకాలను వీజమరియు దాని అనుబంధ సంస్థలు ముద్రణ చేస్తున్నాయని ఇలా ముద్రణ చేసిన పుస్తకాలను ఉచితం గా ప్రజలకు,అమాయక హిందువులకు పంపిణీ చేస్తున్నారు ఈ పుస్తకాల సారాంశం ఏమిటని మేము లోతుగా అధ్యయనం చేయగా పైకి భగవద్గీత,వేదాలు, ఉపనిషత్తులను సమర్ధిస్తూ చెబుతూ లోపల చూస్తే అంతా భూతే,, పూర్తిగా ఈ పుస్తకాలు పవిత్రమైన కోట్ల చరిత్ర కలిగిన వేదాలను,ఉపనిషత్తులను, భగవద్గీతను పూర్తిగా వక్రీకరిస్తూ ఈ పుస్తకాలు ఉండగా మీరు చేసిన పని ఏమిటి అని మేము నిలదీయగా వాటికి సమాధానం చెప్పకుండా ఇప్పుడు కాదు రేపు ఎల్లుండు అని కాకమ్మ కథలు చెబుతూ కాలం గడుపుతున్నారు అంతే కాకుండా ఫోన్ చూస్తే తిక్క తిక్కగా మాట్లాడి ఫోన్ పనిచేయకుండా చేస్తున్నారు

వేదల ,ఉపనిషత్తుల సారాంశమే భగవద్గీత అటువంటి భగవద్గీతను పాతది అని పలికి భారతీయ సంస్కృతి సంప్రదాయాలను తిరస్కరించి హిందువులను మత మార్పిడి చేస్తున్న ఈ వీజమరియు దాని అనుబంధ సంస్థలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడి కొండల మాణిక్యాలరావు, జిల్లా అధికారులైన జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా,ఎస్పీ విశాల్ గున్నీ, ఇతర అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని శివశక్తి బృందం,ఇతర బృందాలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అన్ని మతాల మనోభావాలను గౌరవిస్తా

**సామరస్యంతో వ్యవహరించడం మా విధానం**

**ముస్లిం పెద్దలకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి : మత సామరస్యం తమ విధానమని, ఏ ఒక్కరి మత విశ్వాసాల్లో జోక్యం చేసుకునే ఆలోచన తనకు ఎంత మాత్రం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ముస్లింలు కూడా సూర్య ఆరాధన చేయాలని ప్రభుత్వ పరంగా నిర్ణయించినట్లుగా ప్రసారమైన వార్తలతో ఆందోళన చెందిన మజ్లిస్-ఉల్-ఉల్మా వల్ ఐమా (MAJLIS-ULA-MAA VAL AIMMA) ప్రతినిధులు మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అన్ని మతాల వారి మనోభావాలను గౌరవిస్తూ మత సామరస్యంతో వ్యవహరించడం తమ విధానమని చెప్పారు. సూర్యుని వలన కలిగే లాభాలను మనం ఆస్వాదించాలని, స్వీకరించి మన ఆరోగ్యం కాపాడుకోవాలన్న ఉద్దేశంతో మాత్రమే సూర్య ఆరాధన కార్యక్రమ చేపట్టామని, మరేవిధమైన ఆలోచన తనకు లేదని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

రాజమండ్రి మసీదులో చిన్న గురువు (మౌజన్)గా ఉంటూ హత్యకు గురయిన ఫరూక్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, 5 లక్షల ఆర్థిక సహాయాన్ని పెంచాలని ముస్లిం పెద్దలు కోరగా ముఖ్యమంత్రి రూ. 10 లక్షలకు పెంచుతూ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే మసీదులలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. మదరసా బోర్డు విషయమై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తమకు అభ్యంతరాలున్నాయని, రాష్ట్రంలో ఆ నిర్ణయం అమలు కాకుండా చూడాలని వారు కోరారు.

ముఖ్యమంత్రి అందుకు స్పందనగా మాట్లాడుతూ తొందరపడి నిర్ణయం తీసుకోబోమని, ఆలోచన చేసిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లిం పెద్దలకు భరోసా ఇచ్చారు.

ఎమ్మెల్సీ అహ్మద్ షరీఫ్ సాహెబ్, ముస్లిం జేఏసీ కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్, ముస్లిం జర్నలిస్టు ఫోరం కన్వీనర్ అబ్దుల్ అలీం, ముఫ్తి ముజాహిద్ సాహెబ్, ముఫ్తి యూసఫ్ సాహెబ్, ముఫ్తి హబీబ్ సాహెబ్, ముఫ్తీ అక్బర్ సాహెబ్, అక్బర్ సాహెబ్, మౌలానా ఫరూక్ సాహెబ్, హఫీజ్ సాహెబ్, ఫరూక్ సాహెబ్, తదితరులు ముఖ్యమంత్రిని కలసిన వారిలో ఉన్నారు.

## ఉక్కు గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో టియన్‌టియుసి కి చెంప పెట్టు

**- కేవలం 206ఓట్లుతో అబాసుపాలైన టియన్‌టియుసి**

గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగార గుర్తింపు యూనియన్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టియన్‌టియుసికి కార్మికులు బుద్ధిచెప్పారు. సోమవారం వెలువడి ఫలితాలలో టియన్‌టియుసి కేవలం 206ఓట్లుతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొని అబాసుపాలైంది. తెలుగునాడు స్టీల్ ఎంప్లాయిస్ కౌన్సిల్ ప్యానెల్‌పై ఒంటరిపోరుకు సిద్దపడ్డ టియన్‌టియుసికి కేవలం 206ఓట్లు పోలవడంతో టిడిపి బలాన్ని బహిర్గతం చేసాయి. స్థానిక తెదేపా ఎమ్మెల్యే, రాష్ట్ర తెదేపా కార్యదర్శి పల్లా శ్రీనివాసరావు సొంత నిర్ణయంతో ఒంటరిగా టియన్‌టియుసి బరిలోకి దిగి ఒటమిని చవిచూసింది. ఉక్కు టియన్‌టియుసి నాయకులు లెనిన్‌బాబు, విల్లా రామోహన్‌కుమార్‌లు ఉత్తర ప్రగల్భాలు పలికి టియన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రామ్మోహన్‌ను ఒప్పించి టియన్‌టియుసిని నిండా ముంచారు. ఇది ఇలా వుండగా మరో యూనియన్ తెలుగునాడు శ్రామిక సంఘం పేరుతో ఉన్న యూనియన్ సిటుతో జతకట్టింది. సంఘం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న బొడ్డు పైడిరాజు, ఎమ్మెల్సీ యం.వి.వి.యస్, మాజీ కార్పోరేటర్ లేళ్ళకోటేశ్వరరావులు సిటుకు మద్దతుగా బహిరంగంగా ప్రచారం చేపట్టారు. అయితే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని కేవలం బొడ్డు పైడిరాజునే టియన్‌టియుసి నుంచి బహిష్కరణకు గురి చేసిన ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు పై పలువురు గుసగుసలాడుకుంటున్నారు. బహిరంగంగా ప్రచారం చేపట్టిన ఎమ్మెల్సీ మూర్తి, లేళ్ళపై పార్టీ ఎటువంటి క్రమశిక్షణ చర్యలు చేపట్టకపోవడంపై కొంతమంది తెదేపా వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. అయితే దీనిపై అధిష్ఠానం ఎటువంటి చర్యలు చేపడుతుందో వేచి చూడాల్సి ఉంది.

## వైకాపా సేవలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి



గాజువాక: వైకాపా సేవలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం జీవీయంసీ 62వ వార్డు దయాల్‌నగర్‌లో వార్డుస్థాయి అనుబంధ సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. వార్డు అధ్యక్షుడు బొడ్డు నర్సింహపాత్రుడు (కేబుల్‌మూర్తి) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, వైకాపా అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. పార్టీ బలోపేతంతో పాటు, ప్రజా సమస్యలపై పోరాటంలోనూ కార్యకర్తలు ముందుండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక పరిశీలకులు ఫారూఖీ, పీతల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ ముట్టడి

అనకాపల్లిః రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాదిగలకు ఇచ్చిన హామీని నిలుపకోలేదని ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు కట్టమూరి మంగరాజు ఆరోపించారు. మంగళవారం ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం ఉదయం పెద్ద సంఖ్యలో ఎం.ఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై కలెక్టర్ ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమల్, రవిబాబు, కొండలరావు, చిన్న, కనకరాజు, అప్పారావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సఫారీ గడ్డపై బౌలింగ్ చేయడమే సులువు



కేప్‌టౌన్: ఆతిథ్య దక్షిణాఫ్రికాతో సెంచూరియన్‌లో జరిగిన రెండో వన్డేలో భారత విజయంలో కీలకపాత్ర పోషించారు స్పిన్ ద్వయం చాహల్, కుల్‌దీప్. సొంత గడ్డపై బౌలింగ్ చేయడం కంటే సఫారీ గడ్డపై బౌలింగ్ చేయడమే సులువని అంటున్నారు వీరు. దక్షిణాఫ్రికా పర్యటన కోసం చాలా కష్టపడ్డాం. ఇక్కడి వికెట్లు వేగవంతమైనవి. స్పిన్నర్లకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మన పిచ్‌లపై బంతులు నెమ్మదిగా వెళ్తాయి. బ్యాట్స్‌మెన్ వాటిని ఎదుర్కొనేందుకు సమయం పడుతోంది. కానీ, ఇక్కడ అలా కాదు. బంతులు వేగంగా బ్యాట్స్‌మెన్ వైపు దూసుకెళ్తాయి. వాటిని ఎదుర్కొనేందుకు వారికి ఎక్కువ సమయం ఉండదు. ఇక్కడ పిచ్‌లపై బౌలింగ్ చేసే సమయంలో మేము చాలా ఎంజాయ్ చేస్తున్నాం అని చాహల్, కుల్‌దీప్ తెలిపారు.

సెంచూరియన్‌లో జరిగిన వన్డేలో 8.2 ఓవర్లు వేసిన చాహల్ కేవలం 22 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీసిన సంగతి తెలిసిందే. ఆరు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య మూడో వన్డే నేడు కేప్‌టౌన్‌లో జరగనుంది.

# విపత్తుల రికవరీ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

## విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: జిల్లాలో విపత్తుల రికవరీ ప్రాజెక్టు కింద మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ చాంబర్‌లో విపత్తుల రికవరీ ప్రాజెక్టు కింద మంజూరైన పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.

ఆర్ అండ్ బి కింద లంకెలపాలెం, పరవాడ మధ్య 8 కోట్ల రూపాయలతో మంజూరైన 6 కిలో మీటర్ల పొడవుగల రహదారి పనులు ప్రారంభమైనాయని ఆర్ అండ్ బి ఎస్ఇ వివరించారు. హుద్ హుద్‌కు నష్టపోయిన రెండు మైనర్ వంతెనల పనులు కూడ 3.5 కోట్ల రూపాయలతో చేపడుతున్నామని, ఈ పనులు అగ్రిమెంట్ స్థాయిలో ఉన్నాయని, 6 నెలలలోగా పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. నర్సీపట్నం, తాళ్లపాలెం మధ్య 30 కోట్ల రూపాయలతో మరో రహదారి పనులు జరుగుతున్నాయని ఎస్ఇ., తెలిపారు.

బీచ్ రోడ్డు నందు ప్రారంభించిన అండర్ గ్రౌండ్ కేబుల్ ప్రాజెక్టు పనులు మొదలైనాయని ప్రాజెక్టు ఇన్‌ఛార్జి చిరంజీవులు కలెక్టర్‌కు తెలిపారు. వుడా, జీవీఎంసీ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డు నందు అనేక పనులు మంజూరైనాయని, వాటికి డిపిఆర్ తయారు చేయాలని ఆయా ఇంజనీర్లకు కలెక్టర్ ఆదేశించారు.

జులాజికల్ పార్క్ వద్ద చేపట్టవలసిన పనులకు సంబంధించి కూడా ప్రతిపాదనలు వెంటనే పంపాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు పనులపై ఆరా తీస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వుడా, జీవీఎంసీ, అటవీ శాఖ, విద్యుత్, పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు హాజరైనారు.

# ఐపీఎల్‌లోకి మళ్లీ షేన్‌వార్న్..!

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ షేన్‌వార్న్ మళ్లీ ఐపీఎల్‌లోకి అడుగుపెట్టనున్నాడు. 2008లో జరిగిన ఐపీఎల్ తొలి సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టుని ఒంటిచేత్తో విజేతగా నిలిపిన వార్న్.. 2011 వరకు ఈ టోర్నీలో కొనసాగాడు. ఆ తర్వాత క్రికెట్ కామెంటేటర్‌గా మారి తన గళంతో అభిమానుల్ని అలరిస్తున్నాడు. అయితే.. వార్న్ మళ్లీ ఐపీఎల్‌లోకు రాజస్థాన్ రాయల్స్ తరపున పునరాగమనం చేయనున్నట్లు కొద్దిరోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. కానీ.. ప్రధాన కోచ్ లేదా బౌలింగ్ కోచ్‌లో ఏ బాధ్యతని అతను తీసుకునేదానిపై మాత్రం స్పష్టత రావడం లేదు. ఐపీఎల్‌తో నేను మమేకం అవబోతున్నా. ఈ వారంలోనే దానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తా అని షేన్ వార్న్ తాజాగా వెల్లడించాడు. ఫిక్సింగ్ కారణంగా 2016, 2017 ఐపీఎల్ సీజన్లకి దూరంగా ఉన్న రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు ఈ ఏడాది మళ్లీ పునరాగమనం చేయనున్నాయి. ఇందులో భాగంగా స్టీవ్ స్మిత్‌ని రూ. 12.5 కోట్లకి అట్టిపెట్టుకున్న రాజస్థాన్.. వేలంలో బెన్‌స్టోక్స్‌ను రూ. 12.5 కోట్లకి, జయదేవ్ ఉనద్కత్‌ని రూ. 11.5 కోట్లకి, సంజు శాంసన్‌ని రూ.8 కోట్లకి, రహానెని రూ.4 కోట్లకి కొనుగోలు చేసి ఆశ్చర్యపరిచింది.

# ఏపీకి అన్యాయంపై దద్దరిల్లిన పార్లమెంట్

### కొద్దిసేపు ఉభయవర్గాల మధ్య వాగ్వాదం

### ఎంపీల నిరసనలతో 3సార్లు వాయిదా

### ఇదే విధంగా రాజ్యసభ కూడా వాయిదా

న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయంపై పార్లమెంట్ దద్ధరిల్లింది.

టీడీపీ ఎంపీల నిరసనలతో లోక్‌సభ మూడుసార్లు వాయిదా పడింది. సమావేశాల ప్రారంభానికి ముందు, గాంధీ విగ్రహం ఎదుట ఫ్లకార్డులతో ఆందోళన చేసిన ఎంపీలు.. ఆ తర్వాత సభ లోపల కూడా అదే స్థాయిలో నిరసనలు కొనసాగించారు. మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు నిలుచున్నప్పుడు టీడీపీ ఎంపీలు ఆందోళన మరింత ఉధృతం చేశారు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్, టీడీపీ ఎంపీల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఖర్గేకు అవకాశం ఇవ్వని టీడీపీ ఎంపీలు ప్రధాని మోదీ సాక్షిగా పెద్ద ఎత్తున నినాదాలు కొనసాగించారు.

అదే సమయంలో మోదీ పక్కన రాజ్‌నాథ్ సింగ్ ఉండగా అరుణ్ జైట్లీ కూడా సభకు వచ్చారు. ఇదే అంశంపై రాజ్యసభ కూడా మూడు సార్లు వాయిదా పడింది.

# నేను పాక్ డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లలేదు

## అండర్-19 భారత కోచ్ రాహుల్ ద్రవిడ్



ముంబయి: తాను పాక్ ఆటగాళ్ల డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లినట్లు వస్తున్న వార్తలను అండర్-19 భారత క్రికెట్ జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్ కొట్టి పారేశాడు. న్యూజిలాండ్‌లో అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు ముంబయి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ ద్రవిడ్, జట్టు సారథి పృథ్వీ షా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

ఈ నేపథ్యంలో ఓ విలేకరి టోర్నీలో భాగంగా పాకిస్థాన్‌తో సెమీఫైనల్ అనంతరం మీరు ఆ జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లి ఆటగాళ్లు, టీమ్ మేనేజర్‌తో మాట్లాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఎందుకు వెళ్లారు? అని అడగ్గా.. నేను పాక్ డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లలేదు. ఆ జట్టులో ఒక ఎడమచేతి వాటం బౌలర్ టోర్నీలో బాగా రాణించాడు. అతన్ని అభినందించడానికి డ్రెస్సింగ్ రూమ్ వద్దకు వెళ్లాను. కానీ, రూమ్‌లోకి వెళ్లలేదు అని ద్రవిడ్ క్లారిటీ ఇచ్చాడు. టోర్నీలో భాగంగా భారత్-పాక్ మధ్య రెండో సెమీఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే.

ఫైనల్లో ఆసీస్‌ను చిత్తు చేసిన పృథ్వీ షా సేన ప్రపంచకప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. నాలుగుసార్లు అండర్-19 ప్రపంచకప్ గెలిచిన మొదటి జట్టుగా భారత్ రికార్డులకెక్కిన సంగతి తెలిసిందే.

# సింగిల్స్, డబుల్స్‌లో అదరగొట్టిన సింధు

అలోర్ సెటార్(మలేసియా): ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు అటు సింగిల్స్‌తో పాటు మహిళల డబుల్స్‌లోనూ అదరగొట్టింది. దీంతో ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 3-2 తేడాతో హాంకాంగ్‌పై విజయం సాధించింది.

మొదటి సింగిల్స్‌లో సింధు 21-12, 21-18 తేడాతో యిప్ పూ ఇన్‌పై విజయం సాధించి భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. అనంతరం మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప- ప్రజక్త సావంత్ జోడీ 22-20, 20-22, 10-21తో వింగ్ యుంగ్-టింగ్ చేతిలో పరాజయం పాలైంది. ఆ తర్వాత జరిగిన మరో మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో శ్రీ కృష్ణప్రియ కూడా 19-21, 21-18, 20-22 తేడాతో ఓటమి పాలైంది.

దీంతో భారత్ 1-2తో వెనుకబడింది. మరో మహిళల డబుల్స్‌లో సిక్కిరెడ్డితో జట్టుకట్టిన సింధు 21-15, 15-21, 21-14తో విజయం సాధించి 2-2తో సమం చేసింది.

ఇక చివరిదైన మరో మహిళల సింగిల్స్‌పైనే అందరి దృష్టి. హోరా హోరీగా సాగిన మూడు సెట్ల పోరులో భారత క్రీడాకారిణి రుత్విక గద్దె 16-21, 21-16, 21-13తో విజయం సాధించింది. దీంతో భారత్‌కు 3-2 ఆధిక్యం లభించింది.



# మేడారం హుండీల లెక్కింపు

మేడారం: సమ్మక్క- సారలమ్మ మహాజాతర మహోత్సవ హుండీ లెక్కింపు ప్రారంభమైంది. హన్మకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి కల్యాణ మండపంలో ఈ లెక్కింపు జరుగుతోంది. జయశంకర్ భూపాలపల్లి సంయుక్త కలెక్టర్ అమోయ్ కుమార్ లెక్కింపును ప్రారంభించారు.

జనవరి 31 నుంచి 4 రోజుల పాటు జరిగిన జాతరలో భక్తులు అమ్మవార్లకు సమర్పించిన కానుకలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో బందోబస్తు మధ్య లెక్కిస్తామని తెలిపారు. మొత్తం 451 హుండీలు ఉండగా వాటిలో 24 వస్త్ర హుండీలు ఏర్పాటు చేశారు. ఈ సారి మేడారానికి కోటీ 25 లక్షల మంది భక్తులు వచ్చి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.

# నాలుగు రోజుల క్రితమే గుర్తించాం

### భూ అక్రమ రిజిస్ట్రేషన్లపై సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీధర్



అమరావతి: రాజధాని అమరావతిలో జరిగిన భూ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారాన్ని నాలుగు రోజుల క్రితమే అంతర్గత ఆడిటింగ్‌లో గుర్తించామని సీఆర్డీఏ కమిషనర్ సీహెచ్ శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో రిజిస్ట్రేషన్‌ను రద్దు చేశామని.. క్రిమినల్ కేసు కూడా నమోదు చేయించామని వెల్లడించారు.

ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ కోసం ఐఏఎస్ అధికారి, సీఆర్డీఏ అదనపు కమిషనర్ షన్మోహన్‌ను నియమించినట్లు తెలిపారు.

కేటాయించిన ప్లాట్లకు సంబంధించి జరుగుతున్న అంతర్గత ఆడిటింగ్‌లో ఈ విషయం వెలుగు చూసిందన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఈ అక్రమానికి పాల్పడినట్టు ప్రాథమికంగా గుర్తించామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో కంప్యూటర్ ఆపరేటర్‌తో పాటు స్థానిక కంపీటెంట్ అథారిటీ హస్తం కూడా ఉండే అవకాశముందని అనుమానం వ్యక్తం చేశారు. భూమి సర్వే చేసినట్లు నోటీసులు జారీ చేసినట్లు, ప్లాట్లు కేటాయించినట్లు కంప్యూటర్ రికార్డుల్లో నమోదు చేశారన్నారు. సీఆర్డీఏ ఉద్యోగులతో పాటు ప్రైవేటు వ్యక్తుల హస్తంపై కూడా విచారణ చేస్తున్నామని అన్నారు.

ఆన్‌లైన్ విధానంలో ఎక్కడా పొరపాట్లు జరిగే అవకాశం లేదని కమిషనర్ వెల్లడించారు. పారదర్శకంగా ఉండేందుకు ప్రజలు కూడా నిత్యం ఈ వివరాలను తెలుసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఒక వ్యక్తి దుర్వినియోగానికి పాల్పడినట్టు ప్రాథమికంగా తేలిందని..

ఈ వ్యవహారంలో ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అదనపు కమిషనర్ షన్మోహన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయన్నారు.


ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం



నరేంద్ర మోడీ
ప్రధానమంత్రి

లింగ ఎంపికను ఆపండి,
ఆడపిల్లను కాపాడండి

గర్భధారణలో ముందస్తు లింగ ఎంపిక & ముందస్తు లింగ నిర్ధారణ
ప్రి- కన్సెప్షన్ మరియు ప్రి- నాటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం 1994 క్రింద ఒక క్రిమినల్ నేరం



పిసి & పిఎన్‌డిటి చట్టం 1994 క్రింద ప్రతి నేరం
విచారణ యోగ్య, బెయిల్ లేని & క్షమించరాని నేరం

చట్టపు ముఖ్యాంశాలు

- గర్భదారణ ముందు & తర్వాత లింక ఎంపికను నిషేధిస్తుంది.
- లింగ ఎంపిక మరియు నిర్ధారణకు సంబంధించి ప్రకటనలో ఇంటర్నెట్ ద్వారా నిషేధిస్తుంది.
- లింగ నిర్ధారణ సేవలు సౌకర్యం కల్పించేందుకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కాబడి ఉండవలెను.
- "ఫారం ఎఫ్" సహా అన్ని సౌకర్యాలకు సంబంధించి రికార్డుల నిర్వహిస్తూ వాటికి జాగ్రత్త పరచవలెను.
- లింగ ఎంపిక కొరకు ప్రోత్సహించబడిన స్త్రీలకు ఎటువంటి శిక్ష మరియు జరిమానా విధించబడదు.

చట్ట ప్రకారం జైలు శిక్ష మరియు నగదు జరిమానాలు

- తొలి నేరానికి వైద్యులు/క్లినిక్‌ల యాజమానులకు 3 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ. 10,000/- వరకు జరిమానా మరియు ఆపై నేరానికి 5 సంవత్సరాల పాటు డాక్టర్ల మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దు చేయబడును.
- లింగ ఎంపికలకై ప్రోత్సహించే భర్త/కుటుంబ సభ్యులు లేదా ఏదేని ఇతర వ్యక్తులకు 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రూ. 50,000/- వరకు జరిమానా
- లింగ ఎంపికకు సంబంధించి ప్రకటనలపై 3 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ. 10,000/- వరకు జరిమానా విధించబడును.

davp 17102/13/0079/1718

@MoHFW_INDIA | YouTube mohfwindia | www.mohfw.nic.in | www.pmindia.gov.in www.mygov.in


VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# 5వ తేదీలోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలి

## ఆర్డీవో కె. సూర్యారావు



నర్సీపట్నం : ఎన్నికల కమిషన్ ఈ ఓటర్ లిస్ట్‌ను ప్రవేశపెడుతుందని దాని కొరకు 15 తేదీలోగా ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే పూర్తి చేయాల్సి ఉందని నియోజకవర్గ ఎన్నికల అధికారి అయిన రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సూర్యారావు బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ప్రాఫార్మాలను ఏ విధంగా పూర్తి చేయాలో విశదీకరించారు. ఇంటింటి సర్వేలో సేకరించిన సమాచారాన్ని కంప్యూటర్లో పొందుపరుస్తానరని, పూర్తయిన ఓటర్ల జాబితాను తిరిగి బిఎల్‌ఒల ద్వారా మరొకసారి పరిశీలన చేయవలసి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ 24వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. పక్కా అయిన ఓటర్ల జాబితాను ఈ ఓటరు లిస్ట్ ఆన్‌లైన్‌లో పెట్టడం జరుగుతుందన్నారు. సర్వే చేస్తున్నప్పుడు కుటుంబ యజమాని పేరు మిగిలిన సభ్యులు వారికి యజమానితో గల సంబంధం నమోదు చేయాలన్నారు. కొత్తగా వచ్చిన లేదా తొలగించాల్సిన వారి పేర్లను సంబంధిత నమూనాలలో రాస్తూ ప్రధాన జాబితాలో వారి ఎదురుగా ప్రాఫార్మా నంబర్లను రాయవలసి ఉంటుందన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఐదు ప్రాఫార్మా లు ఉంటాయన్నారు. కొత్తగా నమోదయ్యే ఓటరు నుండి తప్పనిసరిగా డిక్లరేషన్ తీసుకోవాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ఓటరు జాబితా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో పరిపాలనాధికారి ప్రకాశరావు తాసిల్దార్లు వి.వి.రమణ అంబేద్కర్ తారకేశ్వరి కనకారావు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధనకై నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. 15వవార్డు, దొండపర్తి, నెహ్రూబజార్‌ను ఆనుకుని వున్న దళిత వాడల్లో మంగళవారం దళితతేజం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దళితులతో కలిసి సామూహిక అల్పాహార విందు స్వీకరించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

యువత కోసం జిమ్ పరికరాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా నెహ్రూ బజార్లో చేపల వ్యాపారస్తులు చేపల వ్యర్థాలను గెడ్డల్లో వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలు నైపుణ్య శిక్షణ తీసుకుంటే కుట్టు మిషన్లు అందజేస్తామన్నారు.

చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి బ్యాంకుల నుంచి రుణాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు.



### ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

ప్రజాదర్బార్‌కు రోజురోజుకు విశేష ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యేవాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 15వవార్డు దొండపర్తి పరదేశమ్మ గుడి వద్ద మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డయల్ యువర్ ఎమ్మెల్యే, ప్రజాదర్బార్, పాదయాత్రలతో నిత్యం ప్రజల్లోనే వుంటున్నామని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తుండడంతో ప్రజాదర్బార్‌కు విశేష స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ, శివప్రసాద్, గంట్యాడ శంకరరావు, కోటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, సింహాద్రి, పాడుగు కుమార్, టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




విశాఖపట్నం : ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు సంబంధించి పనులను వేగవంతం చేసి మార్చి నాటికి పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ గృహ నిర్మాణ శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణాల ప్రగతిపై డివిజన్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని నెలకు 2వేల గృహాలు లక్ష్యంగా పెట్టుకొని ఒక్కరోజు కూడా వదలకుండా నిబద్ధతతో వారికి నిర్ధేశించిన లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.

గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రూరల్ హౌసింగు, పిఎంఎవై గ్రామీణ హౌసింగు, అర్బన్ హౌసింగుకు సంబంధించి 2016-17, 17-18, 18-19 సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో 56,796 గృహాలు ఎలాట్ అయ్యాయని, వీటిలో 51,044 మంజూరయ్యాయని, 18,349 గృహాల నిర్మాణాలు నేటికి పూర్తయ్యాయన్నారు. 18,800 గృహాలు వివిధ దశలలో వున్నాయని, 37,149 గృహాలు గ్రౌండింగ్ అయ్యాయని అన్నారు. 2013-14 సంవత్సరాలలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ముందు మంజూరైన గృహాలు 23,260 మంజూరయ్యి 8,083 గృహ నిర్మాణాలు పూర్తయ్యాయని, 15,177 వివిధ దశలలో వుండగా 23,260 గృహాలు గ్రౌండింగయ్యాయన్నారు.

# ఆర్యవైశ్యులను అన్ని రంగాల్లో రాణించేలా చేస్తా

రావులపాలెంః తూర్పుగోదావరి ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక పదవీ ప్రమాణీ స్వీకార మహోత్సవానికి మండల స్థాయి ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో తరలి వెళ్ళారు. మంగళవారం మండపేటలో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భముగా మండలంలో గల పలు ఆర్యవైశ్య సంఘ నాయకులు, సభ్యులు భారీ ఎత్తున తరలి వెళ్ళారు. ఆర్యవైశ్యుల ఐక్యత వర్ధిల్లాంటూ మహోత్సవానికి తరలి వెళ్ళారు. ఈ సందర్భముగా పొలిటికల్ చైర్మన్‌గా ఎన్నికైన కంకటాల వెంకటరత్నం (నాని) మాట్లాడారు.



వార్షిక తనిఖీలలో భాగంగా తూర్పు కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ ఉమేష్ సింగ్ వాల్తేరు డివిజన్ పరిధిలోని విశాఖ - పలాస మధ్య గల రైల్వే లైన్‌లో పలు స్టేషన్లను తనిఖీ చేశారు. ఆయా స్టేషన్లలో గల వసతులను, పరిశుభ్రతపై దృష్టి సారించారు. ఆయా స్టేషన్ల అధికారులు మరియు సిబ్బందిని కలిసి వారి పని తీరును, కావలసిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. పురోహిత్, ఆర్.ఎస్. మిత్రా, దేవ్‌రాజ్ పండా తదితరులు పాల్గొన్నారు.

# హాజరుకాని విజేతల బహుమతులు రద్దు

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ విశాఖపట్నం వారు ఆధ్వర్యంలో డిసెంబర్‌లో జరిగిన విశాఖ ఉత్సవాలలో నిర్వహించిన బంపర్ డ్రా కార్యక్రమంలో చందనాబ్రదర్స్, వైభవ జ్యూలర్స్, కంకటాల టెక్స్‌టైల్స్, వరణ్‌మోటర్స్, గంగవరం పోర్ట్, సిల్క్ ఎయిర్‌లైన్స్ మొదలగు సంస్థల నుండి సేకరించిన నిధుల ద్వారా ఉత్సవాల్లో పాల్గొన్నవారికీ కూపన్‌ల డ్రా ద్వారా బహుమతులకు గెలిచినవారు పేర్లు పత్రికలలో ప్రచరించినా షరతులు ప్రకారం వేదిక వద్దకు వారి కూపన్‌తో హాజరు కాలేదుకావున ఆ డ్రా ద్వారా విజేతలకు బహుమతులు రద్దు పరుస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసారు. స్పాన్సర్‌లు ద్వారా లక్కీ డ్రా కొరకు వచ్చిన నిధులను త్వరలో జరగబోయే వైజాగ్ మిలియన్ స్టడ్ మరియు యాట్ ఫెస్టివల్ కార్యక్రమాలలో పాల్గొను సందర్శకుల కొరకు నూతన కూపన్‌ల ద్వారా లక్కీ డ్రా తీసి బహుమతులు ఇచ్చుటకు జిల్లా కలెక్టర్ నిర్ణయించడమైనది.

## ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కారిడార్ పనులను

# త్వరిత గతిన పూర్తి చేయాలి

విశాఖపట్నం : విశాఖ - చెన్నై ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కారిడార్ ప్రోగ్రాం కింద పనులను వేగవంతంగా గావించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టర్ ఈ విషయమై ఎపిఆర్‌డిసి., ఎపిట్రాన్స్‌కో, నగర పాలక సంస్థ మరియు పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్-16 నుండి నక్కపల్లి క్లస్టర్‌కు గ్రీన్ ఫీల్డ్ అప్రోచ్ రోడ్లు ప్రతిపాదనలు రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి వివరించారు. సదరు ప్రతిపాదనలను కలెక్టర్ పరిశీలించి అనుమతించారు. నక్కపల్లిలోని చందనాడ గ్రామంలో జరుగుతున్న పనులకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని కలక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించిన నీటి వనరుల అభివృద్ధి పనులను పరిశీలించారు.తదుపరి కలక్టరు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఎంఓయులను కుదుర్చుకున్న ఒప్పందాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రామలింగరాజు, పరిశ్రమల సాఖ జనరల్ మేనేజర్ రమణారెడ్డి, ఇఇ, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్, ఇఇ జివిఎంసి,ఎపిఇపిడిసిఎల్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నల్లమారమ్మ జాతర

అనకాపల్లి : మండలంలో బిఆర్టీ కోలనీలో నల్లమారమ్మ జాతర ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మళ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు సరిసా భాస్కరరావు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఆద్వర్యంలో ఘనంగా జరిగింది.

సుమారు 7 గ్రామాల ఆరాద్య దైవమైన నల్లమారమ్మను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్సించుకున్నారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఉత్సవ కమిటీ సభ్యలు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసారు.

పట్టణంలో ప్రముఖులు, రాజకీయ నాయకులు, అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకన్న వారిలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ముత్తంశెట్టి మహేష్, పరుచూరి భాస్కరరావు, బుద్ద నాగజగదీష్, గుత్తా ప్రభాకరచౌదరి తదితరులు వీరికి ఉత్సవ కమిటీ సభ్యలు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు.

# ఆర్యవైశ్య జిల్లా సంఘ ఉపాధ్యక్షులుగా 'వరదా'

అమలాపురం : తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షునిగా అమలాపురం పట్టణానికి చెందిన వరదా సూరిబాబు నియ మితులయ్యారు.

వారితో పాటు పట్టణానికి చెందిన మరో 10మందిని కార్యవర్గంలోకి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంఆ జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కంచర్ల మాణిక్యాలరావు, రాష్ట్ర మహాసభ పూర్వపు కార్యదర్శి కొల్లూరి చినబాబు, ఎపిఐఐసి మాజీ ఛైర్మన్ శ్రీఘాకోళపు శివరామ సుబ్రహ్మణ్యంలకు సూరిబాబు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండపేటలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య, రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావుతో పాటు రాష్ట్ర, జిల్లా వైశ్య సంఘ నాయకులు ముఖ్యఅతిథులుగా పాల్గొని నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అమలాపురం మండలం నుంచి అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు తరలివెళ్లినట్లు అమలాపురం మండల వైశ్య సంఘ అధ్యక్షులు కూరపాటి మావుళ్లయ్య, కార్యదర్శి తటవర్తి సీతారామస్వామి, వరదా సూరిబాబులు తెలిపారు.

## మత్స్యకారుల శిబిరాన్ని దగ్ధం చెయడంపై

# సి.బి.ఐ ఎంక్వయిరీ వేయాలి

భీమునిపట్నంః స్థానిక ఎగువపేట లో గ్రామాభివృద్ధి సేవాసంఘం ఆద్వర్యంలో మత్స్యకారులను ఎస్,టి.జాబితాలో చేర్చాలని డిమాండు చేస్తూన్న శిబిరాన్ని శ్రీకాకుళం లో ఎస్,టి సాదన సమితి దగ్ధం చెయడం ఎవన్మంది మత్స్యకారులు వ్య తిరేకిస్తున్నామని భీమిలి ఎగువపేట గ్రామాభివృద్ధి సేవాసంఘం అద్యక్షులు గంటా. నూకరాజు అన్నారు.దీనిపై ప్రభుత్వం సి.బి.ఐ ఎంక్వయిరీ చేసి దోషులను శిక్షించాలని కోరుతున్నామని ఇటువంటి చర్యలకు పాలుపడే వారికీ సంస్కారం కాదు కాబట్టి ఇటు వంటి దాడులకు పాల్పడిటతే తగిన బుద్ధి చెప్పవ్వలసి వస్తుందని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మా మత్స్యకారులను ఎస్,టి.జాబితాలోకి చేర్చే వరకూ మా పోరాటం ఆగదని అన్నారు.ఈ కార్యక్రమంలో మైలపల్లి . షణ్ముఖరావు, అల్లిపిల్లి .నరసింగరావు వాసుపల్లి .కొండబాబు, మైలపల్లి .లక్ష్మణరావు ,కదిరి జగన్నాదం, వాసుపల్లి. జానకిరాం, కోదండ, కె..నాగరాజు ,చురకల రమణ ,వి. నరసింగరావు, దోని. నాగరాజు, తదితరులు పాలుగున్నారు

**మొదటి పేజీ తరువాయి**

## 22వ తేదీ నాటికి సిఐఐ సదస్సు ఏర్పాట్లు పూర్తి కావాలి

నిర్మాణానికి శంకుస్థాపన గావించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కన్వెన్షన్ హాల్ నిర్మాణపు పనులను లూలూ సంస్థకు అప్పగించడం జరిగిందని, వాస్తు ప్రకారంగా అనువైన స్థలాన్ని భూమి పూజ నిర్వహించుటకు గుర్తించి అందుకు ఏర్పాట్లు గావించాలని కలెక్టర్ సూచించారు.

కలెక్టర్ వెంట ఎసిపి కింజరాపు ప్రభాకర రావు, విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వరరావు, యుసిడి పిడి శ్రీనివాసన్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగేస్వర రాజు, సిఐఐ, పోలీసు అధికారులు, పలు శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిఐఐ కమిటీ సభ్యులు హాజరైనారు.

## అగ్ని -1 ప్రయోగం విజయవంతం

రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. ఆదేశాలు అందిన మరుక్షణం దీనిని ప్రయోగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేయడమే తాజా ప్రయోగం లక్ష్యమని పేర్కొన్నాయి. అగ్ని-1లో ఇది 18వ వెర్షన్. నిర్ణీత సమయంలో అన్ని పరామితులను కచ్చితంగా ఇది సాధించగలదు. ఈ మిసైల్‌ను 2004లో సర్వీస్‌లో ప్రవేశపెట్టారు. దీని పొడవు 15 మీటర్లు, బరువు 12 టన్నులు, కాగా 1,000 కేజీల బరువును ఇది మోయగలదు.

## చేస్తాం.. చూస్తాం.. అని అంటే

తీసుకెళ్లారు. ఎంపీలంతా ప్రధాని వద్దకు వెళ్లకుండా ఐదుగురు సభ్యుల బృందం మాత్రమే వెళ్లి కలవాలని..., మిగిలిన వాళ్లు పార్లమెంట్లో నిరసన తెలపాలని సీఎం సూచించారు. చేస్తాం, చూస్తామంటే ప్రజలకు సంతృప్తి కలగదని... ఆ స్థాయి దాటిపోయిందని సీఎం అభిప్రాయపడ్డారు. హామీలు కాదు కావాల్సింది, చేతలు, స్పష్టమైన కార్యాచరణ కావాలన్న చంద్రబాబు సభ్యులందరూ సభకు హాజరై నిరసనల్లో పాల్గొనాలని ఆదేశించారు.

మంగళవారం ఉదయం పార్టీ ఎంపీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు... ప్రజల అసంతృప్తిని తెలియజేసే అన్ని మార్గాలు అనుసరించి, రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడాలని హితభోద చేశారు. మిత్రపక్ష ధర్మంగా ప్రజల్లో ఉన్న అసంతృప్తిని కేంద్రం దృష్టికి తీసుకెళ్దామన్నారు. పార్లమెంటు సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందన్న ముఖ్యమంత్రి.... ఎక్కడ అన్యాయం చేశారో అక్కడే న్యాయం జరగాలని తేల్చిచెప్పారు.

పార్లమెంటు సాక్షిగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. అప్పుడున్న పార్టీలే ఇప్పుడూ పార్లమెంటులో ఉన్నాయని..., ఏపికి న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఆ పార్టీలన్నింటిపైనా ఉందన్నారు. ఇందుకు పార్లమెంట్లో నిరసనగళం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేసారు.

మూడున్నరేళ్లలో ఏపీకి చేసింది కొంతేనని... చేయాల్సింది చాలా ఉందన్న చంద్రబాబు... ప్రజలు సంతృప్తి చెందేలా చూడాల్సింది కేంద్రమేనన్నారు. ప్రజల ఆకాంక్షలను పార్లమెంటులో ప్రతిబింబిస్తూ.... రాష్ట్రానికి న్యాయం జరిగేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలే మనకు ముఖ్యమని, వారి ఆకాంక్షలు నెరవేర్చడమే ముందున్న కర్తవ్యంగా దిశానిర్ధేశం చేశారు. రాజకీయాల్లో హుందాగా వ్యవహరించాలని సూచించిన ఆయన... హుందాగా లేనివారి వ్యాఖ్యలపై ప్రజలే స్పందిస్తారని పేర్కొన్నారు.

## హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం

భర్తీ చేస్తామని చెప్పారు. ఈ నిధులకు సంబంధించి జనవరి 3న సీఎం చంద్రబాబు తమకు లేఖ రాశారని చెప్పారు. నాబార్డు ద్వారా ఆ నిధులు కేటాయించాలని సీఎం ఆ లేఖలో కోరారని జైట్లీ చెప్పారు.

అయితే, ఈఏపీలకు నాబార్డు ద్వారా నిధులు ఇవ్వాలంటే సమస్య ఎదురవుతోందని జైట్లీ అన్నారు. అలా ఇస్తే రాష్ట్ర రుణ సామర్థ్యం తగ్గుతుందని చెప్పారు. ఈఏపీ నిధులు ఎలా ఇవ్వాలనే విషయమై చర్చిస్తున్నామని, ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆ నిధుల మంజూరు చేసే అంశంపై చర్చిస్తున్నామని వివరించారు. ఈ విషయమై చర్చించేందుకు ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శిని దిల్లీకి రావాలని పిలిచామని చెప్పారు. ఇప్పటికే ఏపీ రెవెన్యూ లోటు భర్తీకి రూ.3,900 కోట్లు చెల్లించామన్నారు.

ఇక రైల్వే జోన్ విషయంలో అన్ని రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నామని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. జోన్ విషయంలో సానుకూల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని వివరించారు. మరోవైపు లోక్‌సభలో ఏపీ ఎంపీల ఆందోళన కొనసాగుతోంది. తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేస్తున్నారు.

## ఏపీ సమస్య సున్నితమైనదే..

ఉద్ధృతం చేశారు. స్పీకర్ వెల్ వద్దకు చేరుకుని ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని, విభజన హామీలు నెరవేర్చాలని నినాదాలు చేస్తున్నారు. ప్లకార్డులు ప్రదర్శించిన సమయంలో ఎంపీ మాగంటి బాబుపై స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విజయోత్సవంలో సి.ఐ.టి.యు

గాజువాక: విశాఖ ఉక్కు గుర్తింపు యూనియన్ ఎన్నికలలో సి.ఐ.టి.యు విజయం సాధించిన సంధర్బంగా మంగళవారం విజయోత్సవ సభను నిర్వహించారు. ఉక్కు సెంట్రల్ స్పోర్ట్స్ కూడలిలో సి.ఐ.టి.యు మిత్ర పక్షాల ఆధ్వర్యంలో విజయోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సిటు జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.రామారావు మాట్లాడుతూ ఉక్కు గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో సి.ఐ.టి.యు మిత్ర పక్షాలకు 3784 ఓట్లతో విజయకేతనం ఎగురవేయడం జరిగిందన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రతీ కార్మికునికి కృతజ్ఞతలన్నారు. ముఖ్యంగా యువ కార్మికులకు ధన్యవాదాలను తెలిపారు. భవిష్యత్‌లో కార్మికుల సమస్యల పరిష్కారంతో ముందుకు పోతామన్నారు. స్టీల్ సి.ఐ.టి.యు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు జె.అయోద్యారాం, వై.టి.దాస్, నాయకులు పాడి త్రినాధరావు, దొమ్మేటి అప్పారావు, డి.వి.రమణారెడ్డి, దాసరి సురేష్‌బాబు, బొడ్డుపైడిరాజు, సి.హెచ్ సన్యాసిరావు, టి. జగదీష్, కొత్త లంక శైలేష్‌బాబులు మాట్లాడుతూ ఎన్నికలలో కులాల రాజకీయాన్ని నడిపినప్పటికీ అంతిమ విజయం సిటు దక్కిందని అన్నారు. వేతన ఒప్పందం, ప్లాంట్ ప్రైవేటీకరణ, వేతన ఒప్పందాలు ఆంక్షలు లేని హెచ్.ఆర్.ఏ, ఉక్కు పరిరక్షణకోసం కలిసి కట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సిటు నాయకులు డి.సి.హెచ్ వెంకటేశ్వరావు, బి. అప్పారావు, మిత్ర పక్షాల నాయకులు జి.ఆర్.కె.నాయుడు, గణపతి రెడ్డి, ప్రకాష్, కరణం సత్యారావు, కృష్ణారావు, మహాలక్ష్మి నాయుడు, మంద్రు ఆనంద్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమీటిలో సాదారణ సమావేశం

భీమునిపట్నం : భీమిలి లో గల వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో ఈరోజు సాదారణ సమావేశం జరిగింది ఈ సమావేశం కు మార్కెట్ కమీటి చైర్మన్ కోరాడ. నాగభూషణరావు అద్యక్షత వహించారు. ఈ సమావేశం లో భీముని పట్నం, పద్మనాభం,ఆనందపురంలల్లో వున్న మార్కెట్ యార్డ్ లను అభివృద్ధి పరచుట, మరియు నిర్మాణం లకు అంచనాలతో కమీటి అద్యక్షులు,ఉపాద్యక్షులు , సభ్యులు కార్యదర్శి బి.చక్రపాణి కలిసిమంత్రి గంటా.శ్రీనివాసరావు ద్వారా మార్కెటింగ్ శాఖ మంత్రి సి.హెచ్.ఆదినారాయణరెడ్డిగారికి ఇచ్చారు.బడ్జెట్ ఆమోదం కొరకు చర్యలు తీసుకుంటామని మంత్రి గంటాహామీ ఇచ్చారని. మార్కెట్ కమీటి చైర్మన్ కోరాడ.

నాగభూషణరావు తెలిపారు.అలాగే మూడు మండలాలో గ్రామాల్లో రైతులకు ఉచితం గా ఆయిదు పసువైద్య శిభిరాలు ఏర్పాటు చేయటకు మరియు ఒకొక్క శిభిరం కు ఇరవై వేల రూపాయులు చొప్పున ఐదు శిభిరాలకు లక్ష రూపాయులు పసువర్ధన శాఖ విశాఖపట్నం వారి ఎకౌంటు కు జమచేసారు.ఈ మార్కెట్ కమీటి పరిది లో మూడు మండలాల్లో ఐదు ఉచిత పసువైద్య శిభిరములను ఏర్పాటు చేయడానికి,గండిగుడం లో ఉన్న చెక్ పాయింట్ మోడల్ చెక్ పాయింట్ మార్పు కొరకు,అలాగే 2018-2019 సంపు బడ్జెట్ లను కమీటి సభ్యులు ఆమోదించారు ,అలాగే ఆనందపురం మండలం నందు వ్యవసాయ యూనివర్సిటీ స్థాపించుట కొరకు మంత్రి గంటా శ్రీనివాసరావు ఇంటి వద్ద వ్యవసాయ శాఖా మంత్రి చంద్రమోహన్ రెడ్డి ని కలిసి అభ్యర్ధన ఇచ్చారు.సదరు ప్రతి పాదనలు మంత్రి సానుకూలం గా స్పందించి వ్యవసాయ యూనివర్సిటీ స్థాపించుట కొరకు చర్యలు తీసుకుంటామని హమిఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఉపాద్యక్షులు గొర్రిపాటి.పెద ఎర్రినాయుడు, కార్యదర్శి బి.చక్రపాణి ,డైరెక్టర్లు పాలుగున్నారు.